

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 11, మార్చి 2026 | 16 పేజీలు







# వేతనాలో మహాప్రభు..!?

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలంటారు అటువంటి పల్లెల్లో సేవలు అందించే చిరు ఉద్యోగులు చితికి పోతున్నారు. నెల జీతం లేక కుటుంబాలు ఆర్థికంగా చిద్రం అవుతున్నాయి. తెలంగాణ పల్లెల్లో ఈ పంచాయితీ సేవల పునరుద్ధరణకు దిక్సూచిగా ఉన్న ఈ పంచాయితీ ఆపరేటర్లు వేతనాలు అందక వేదన అనుభవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,500 మంది ఈ పంచాయితీ ఆపరేటర్లకు గత 5నెలలుగా వేతనాలు అందడం లేదు.

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త

- ఈపంచాయితీ ఆపరేటర్లకు ఐదు నెలలుగా అందని జీతం
- ఆర్థిక సంవత్సరం ముగింపులోనైనా జీతం అందేనా ?
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న చిరు ఉద్యోగి కుటుంబాలు
- ఆపరేటర్ల తొలగింపు అంటూ ప్రచారం ?
- రోడ్డున పడనున్న 1,500 కుటుంబాలు

2లో



## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ప్రభాత వార్త : గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

వ్యవసాయ అభివృద్ధికి దోహదపడేలా

## సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలి..

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16లో

## అందరినీ నేనే మ్యానేజ్ చేస్తా...

కాటారం, మార్చి 10, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో అక్రమ మట్టి రవాణా రోజురోజుకు మితిమీరి పోతుంది. ఓ గ్రామం నుండి కాటారం మండలకేంద్రంకు లారీల ద్వారా మట్టి రవాణా చేసేందుకు ఓ మట్టి మాఫియాకు చెందిన ఒకరు అడ్వాన్స్‌గా రూ.4 లక్షలు తీసుకున్నట్లు కాటారంలో కోడై కూస్తోంది. ఒకప్పుడు ట్రాక్టర్‌ల ద్వారా అడపదడపా అక్రమంగా మట్టి రవాణా చేసిన వారే అంతకు పైగా అంటూ ట్రిప్పర్‌ల ద్వారా భారీ ఎత్తున రవాణా చేసేందుకు ఢీల్ పేరిట రూ. 4లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్‌తో పాటు మీడియాను కూడా మేమే శాషిస్తాం అంటూ వారికి భరోసా కల్పించినట్లు సమాచారం. ఇప్పటికే మట్టి రవాణా పేరిట కాటారం మండలంలోని చెరువులు, కుంటలను భారీ ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా తవ్వి మట్టిని అమ్ముకుంటూ సోమ్ము చేసుకుంటున్నారు.



# గుట్టుగా మట్టి ఢీల్..

- రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మీడియా అన్నింట్లో నేను చెప్పిందే వేదం
- బరితెగింపు మాటలతో బురిడి కొట్టిస్తున్న మట్టి మాఫియాగాళ్లు
- ఎవరూ ఆపరు..మా పేరు చెబితే కథ వేరే లెవల్‌నే
- అధికారుల కళ్లుగప్పి యథేచ్ఛగా తవ్వకాలకు సిద్ధం..?
- భారీ ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి..!
- మౌనం వీడనీ సంబంధిత అధికార యంత్రాంగం...!
- ఓవైపు అధికారులను మరో వైపు మీడియాను మోసం చేస్తున్న వైనం..!
- చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజల డిమాండ్

అడ్వాన్స్‌గా 4 లక్షలు...!?

2లో

# వేతనాలో మహాప్రభు......!?

**ఈపంచాయితీ ఆపరేటర్లకు ఐదు నెలలుగా అందని జీతం**

**ఆర్థిక సంవత్సరం ముగింపులోనైనా జీతం అందేనా ?**

**అప్పుల ఊబీలో కురుకుపోతున్న చిరు ఉద్యోగి కుటుంబాలు**

**ఆపరేటర్ల తొలగింపు అంటూ ప్రచారం ?**

**రోడ్డున పడనున్న 1,500 కుటుంబాలు**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 10:** పల్లెలు దేశానికి పట్టుకోమ్మాలంటారు అటువంటి పల్లెల్లో సేవలు అందించే చిరు ఉద్యోగులు చితికి పోతున్నారు. నెల జీతం లేక కుటుంబాలు ఆర్థికంగా చిధ్రం అవుతున్నాయి. తెలంగాణ పల్లెల్లో ఈ పంచాయితీ సేవల పునరుద్దరణకు దిక్సూచిగా ఉన్న ఈ పంచాయితీ ఆపరేటర్లు వేతనాలు అందక వేదన అనుభవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,500 మంది ఈ పంచాయితీ ఆపరేటర్లకు గత 5నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో ఆ ఉద్యోగులు కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యోగులు ఏ స్థాయిల్లో ఉన్న వారికి కంటిరెప్పల కాపాడుకుంటాం అంటున్న ప్రభుత్వ పెద్దల మాటలు నీటిమీది రాతలుగానే మిగిలిపోయాయి. గత అక్టోబర్ నుంచి ఉద్యోగులకు జీతలు నిలిచిపోవడంతో వారు అప్పుల ఊబిలో కురుకుపో తున్నారు. దీనికి తోడు ఈ పంచాయితీ ఆపరేటర్ల తొలగింపు అంటూ జరుగుతున్న ప్రచారం ఆ చిరు ఉద్యోగులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.

### 2014 నుంచి సేవలు

రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలో ఆన్లైన్ సేవలు అందిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు 2014 నుంచి పనిచేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 1,500 మంది ఈ పంచాయితీ ఆపరేటర్లుగా విధుల్లో ఉన్నారు. పన్నుల నమోదు. ఆన్లైన్ అనుమతులు, జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ, ఈగ్రామ స్వరాజ్ చెక్కుల నమోదు, పీఎఫ్ఎంఎస్ వంటి పనుల నిర్వహణ కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అవుట్సోర్సింగ్ పద్దతిలో ఈపంచాయితీ ఆపరేటర్లను నియమించింది. ఎంపీడీఓ,ఎంపీఓ కార్యాలయాల్లోని ప్రతి ఆన్లైన్ పని వీరిపైనే ఆధారపడి ఉంది. 2014 కంటే ముందు అప్పటి ఉమ్మడి జిల్లాలకు ఉన్న డీపీఎం (డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్) ఆయా జిల్లాకు సంబంధించిన అన్ని ఆన్లైన్ పనులను నిర్వహించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక గ్రామపంచాయతీ అన్నీ పనులకు అన్ని ఆన్లైన్లో చేయడం కోసం 2015లో కార్వే అనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాల చెల్లింపులు జరిగాయి. అప్పుడు వారికి నెలకు రూ. 6,700చోప్పున చెల్లించేవారు. 2016 సంవత్సరంలో అవుట్సోర్సింగ్ ఏజేన్సీకి స్వప్తి పలికిన ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధుల నుండి ఆపరేటర్లకు నెలకు రూ. 8,000 తగ్గకుండా ఇవ్వమని అప్పటి పంచాయితీ రాజ్ కమీషనర్ కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. అనుభవంను బట్టి ఆపరేటర్లకు జీతాలు అందించాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించడంతో 2024 సంవత్సరంలో ఆపరేటరన్లకు అందించే వేతనాలను వారి అనుభవంను బట్టి రూ. 19,500 నుంచి రూ. 22,750కి నిర్ణయించి వారికి అందించడం జరిగింది. 2024 సంవత్సరంలో సర్పంచుల పదవికాలం ముగియడంలో టిఎస్బిపాస్ ప్రత్యేక ఖాతా నుంచి ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నారు.

### అక్టోబర్ నుంచి అందని వేతనం

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12,760 గ్రామ పంచాయితీల్లో క్లస్టర్ల వారీగా 1,500 మంది ఈ పంచాయితీ ఆపరేటరున్ల పనిచేస్తున్నారు. 9 గ్రామపంచాయితీలను ఒక క్లస్టర్గా నియమించి ఒక ఆపరేటర్ను 2014లో ప్రభుత్వం నియమించింది. పల్లెల ఆన్లైన్ పనులను నిర్వహించే ఈపంచాయితీ ఆపరేటర్లకు 5 నెలలుగా వేతనాలు అందడం లేదు. 2025 అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఆపరేటర్ల జీతాలను ప్రభుత్వం చెల్లించలేదు. మార్చి నెలలో కలిపి దాదాపు 6నెలలుగా ఈ పంచాయితీ ఆపరేటర్లకు జీతాలు అందకపోవడంతో ఆచిరు ఉద్యోగులు చితికి పోతున్నారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో వారు అప్పులు ఊబీలో చిక్కుకుపోతున్నారు. 2024 ముందు సర్పంచుల పదవి కాలంలో ప్రతినెల 10వ తేదిలోపు అకౌంట్లల్లో పడిన జీతం డబ్బులు పడినట్లు ఉద్యోగులు వెల్లడించారు. సర్పంచుల పదవికాలం ముగిసిన నాటి నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి మాత్రం వస్తున్న జీతం ఇప్పుడు మాత్రం 5నెలలు దాటిన అందకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ ఖర్చులు, ఇంటి అద్దె, పిల్లల స్కూల్ ఫీజులు, ఈఎంఐలు చెల్లించలేక అప్పులు చేస్తు కాలం వెల్లదీస్తున్నారు. ఈ మార్చినెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండంతో ఈనెలఖారులోనైనా జీతం పడుతుందానే ఆశతో ఈ పంచాయితీ ఆపరేటర్లు ఎదురుచూస్తున్నారు.

### మెడపై వేలాడుతున్న తొలగింపు కత్తి?

గత 5నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఈ పంచాయితీ ఆపరేటర్ల మెడపై తొలగింపు అనే కత్తి వేలాడుతుంది. రాష్ట్రంఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు పదేపదే చెబుతున్న ప్రభుత్వ పెద్దలు ఆసమస్యను అధికమించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఆ చర్యల్లో భాగంగానే కొన్ని శాఖలకు సంబంధించిన అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను తొలగించే విధంగా సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,500 మంది ఈ పంచాయితీ ఆపరేటర్లను తొలగించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. వారి పనులను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ పంచాయితీ ఆపరేటర్ల తొలగింపుతో ఖజానాపై సంవత్సరంకు రూ. 40కోట్ల వరకు ఆదా చేసే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. 2014 నుంచి ఈ పంచాయితీ ఆపరేటర్గా పనిచేస్తున్న తమను తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డునపడుతాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలి



ప్రతి నెలా వేతనాలు రాకపోవడంతో ఈ పంచాయతీ ఆపరేటర్లు ఆర్థికంగా చితికి పోతున్నాం. జీతాలు అందకపోవడంతో అప్పులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాం. తమకు గుర్తింపుతో పాటు ఉద్యోగ భద్రత కరువైంది. ట్రెజరీ ద్వారా వేతనాలు సక్రమం గా అందించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు అందించకుంటే పోరుబాట పాడుతాం.

**చింతకింది రమేశ్,**
**ఈ ఆపరేటర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు**

## గుట్టుగా మట్టి ఢీల్..అడ్వాన్స్‌గా 4 లక్షలు...!?

మొదటిపేజీ తరువాయి

ఇందు భిన్నంగా మంథని రోడ్ వైపున మట్టి రవాణా చేసేందుకు 5 కిలోమీటర్ల మేర ఉన్న చెరువు నుండి తీసుకొచ్చేందుకు ఢీల్ సెటిల్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంత వరకు బాగానే ఉన్నా కానీ కుదుర్చుకున్న భేరం కుదరదని సదరు వ్యక్తి చెప్పడంతో ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని ఓ ప్రజాప్రతినిధి వద్దకు వచ్చి రోజు భేరసారాలు ఆడుతున్నట్లు సమాచారం. ఇలాంటి ఢీల్‌లు సదరు వ్యక్తి ఎన్నెన్ని చేశాడో అని పలువురు చర్చించుకుంటున్నారు. మీడియాను, అధికారులను కూడా శాషించే స్థాయికి వెళ్లిన ఆ వ్యక్తి ఎవరానేది పలువురు ఆలోచన పర్వంలో మునిగిపోయారు. కొంతమందికి తెలిసినా మనకేందుకులే అని స్థబ్దుగా ఉంటున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ ఇంతటి సాహసం చేసి అందరీ పేర్లు చెప్పి ఢీల్ సెటిల్ చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని పలువురు మీడియా ప్రతినిధులు కోరుతున్నారు. సంబంధిత శాఖల యంత్రాంగం ఇలాంటి సంఘటనపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అక్రమ మట్టి మాఫియాగాళ్లపై చర్యలు చేపడితే తప్ప పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు తెలుపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువులల్లో లోతుగా మట్టిని తోడుతూ ఉండడం మూలంగా వర్షాకాలంలో చెరువులలోకి నీరు చేరి లోతు తెలువగా మనుషులతో పాటు, పశువులు మృత్యువాత పడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి సంఘటనలకు మట్టి మాఫియానే బాధ్యులను చేయాలని ప్రలజు కోరుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా సహజ సంపదను కొల్లగొడుతున్నారు. ఇది ఇలా ఉండగా తాజాగా కాటారం మండలంలోని కొన్ని ప్రాంతాల్లో మట్టిని తరలించేందుకు మట్టి మాఫియా భారీ స్థాయిలో ఢీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున మట్టిని తరలించేందుకు మట్టి దందాగాళ్ల అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ లేదా ట్రిప్పర్ ద్వారా మట్టికి నిర్దేశించిన ధర కంటే రెట్టింపు వసూలు చేస్తూ తరలిస్తున్నారు. చెరువులు, కుంటలు మరియు ప్రభుత్వ ఖాళీ స్థలాలను లక్ష్యంగా చేసుకుని జేసీబీలతో భారీగా తవ్వకాలు జరుపుతున్నారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పడిపోవడంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ట్రాక్టర్‌లు కళ్లెదుటే తిరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. కొంతమంది అధికారుల అండదండలతోను ఈ అక్రమ రవాణా సాగుతోందని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వానికి చెల్లించా ల్సిన సీనరేజ్ రుసుము ఎగ్గొడుతూ, మట్టి మాఫియా కోట్ల రూపాయలు గడిస్తోంది. ఇది ప్రభుత్వ ఖాజానకు భారీగా గండి కొడుతుందనే చెప్పు కోవచ్చు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కాటారం మండలం లో జరుగుతున్న మట్టి అక్రమ రవాణాపై విచిరణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## తాగునీటి సమస్యలు

# తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి**

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ప్రభాత వార్త :** గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, విద్య, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారులతో మంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. పది ముఖ్య అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుదిదశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంతమంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని, వారు వెంటనే మార్కింగ్ చేసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచులు, గృహనిర్మాణ శాఖ ఏఈలు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్‌లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అదేవిధంగా 2026-27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో విద్య ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు, ఉపసర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు 99 రోజులపాటు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానాలను జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి వివరించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, డీఈ గాయత్రి, డీఈవో గిరిరాజ్ గౌడ్, డీఆర్డీఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, రవాణా శాఖ డిటిసి సురేష్ రెడ్డి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తదితరులు, వివిధ గ్రామాల సర్పంచులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఎల్కతుర్తిలో జెండర్ రిసోర్స్ భవనం ప్రారంభంఅనంతరం ఎల్కతుర్తిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే ఉద్దేశంతో మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజాపాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యం

**-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**-తెలంగాణ ఈగల్ ఫోర్స్ డిఎస్పి బిక్షపతి రావు**

**నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త**

డ్రగ్స్ రైతు సమాజమే మన అందరి లక్ష్యంగా ముందుకు సాగాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ డిఎస్పి బిక్షపతిరావు పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లోని మండల కేంద్రంతో పాటు రంగాపురం మూడు చెక్కలపల్లి నారక్కపేట గ్రామాల ప్రభుత్వ



పాఠశాలల ప్రాంగణంలో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులతో పాటు గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈగల్ ఫోర్స్ తెలంగాణ డిఎస్పి బిక్షపతి రావు మాట్లాడుతూ 13 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసున్న బాలబాలికలు టీనేజ్ పేరుతో చెడు



వ్యసనాలకు అలవాటు పడి వారి బంగారు జీవితాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలోని గుర్తింపు తెచ్చుకునే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. గంజాయి హెయిర్ ఆయిల్ లాంటి మత్తు పదార్థాలు విక్రయాల తోపాటు వాడే వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే 1908 నెంబర్కు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని




ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ మంచి అలవాట్ల విద్యార్థులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఉజ్వల భవిష్యత్తును ఇలాంటి డ్రగ్స్ కు అలవాటు పడి కేవలం 30 సంవత్సరాల లోపే అనారోగ్యం పాలై మృతి చెందుతున్న యువత వారి తల్లిదండ్రులకు కన్నీటిని మిగులుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిర్మూలన, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండడంతోపాటు ప్రతి వ్యక్తి బాధ్యతగా ఒక సైనికుడిలా డ్రగ్స్ రైతు తెలంగాణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఆయా



గ్రామాలలో విద్యార్థులకు యువతకు క్రీడా కిట్టులను అందజేశారు. ముందుగా ఆయా గ్రామాలలో విద్యార్థులతోపాటు యువత గ్రామస్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ సాయి రమణ, స్థానిక ఎస్సై వి గోవర్ధన్, ప్రభుత్వ వైద్యాధికారి పి.బి ఆచార్య, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

**నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త**

వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని బిఐఎస్ స్టేట్ డైరెక్టర్ అభిసాయి అన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రము ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా బంగారం నాణ్యత ప్రమాణాలపై బిఐఎస్ స్టేట్ డైరెక్టర్, స్టేట్ కన్జ్యూమర్ ఫోరం డివిజన్ అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళల తో కలిసి జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ 2021 సంవత్సరంలో బి ఐ ఎస్ కేర్ యాప్ బంగారు నగలపై హాల్ మార్క్ ముద్రణ తప్పనిసరి చేసిందని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వ్యాపారస్తులపై లక్ష నుండి ఐదు లక్షల వరకు జరిమానా, ఒక సంవత్సరం నుండి




ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ హాల్ మార్క్ లేకుండా బంగారు వెండి నగలు అమ్మ రాదని అట్లే కొనరాదని ఉద్ఘాటించినారు. హాల్ మార్క్ ద్వారా ఆరు అంకెల హెచ్ యు ఐ డి ఆరు అంకెల నెంబర్తో సరిచూసుకొని ఆ వస్తువు ఎక్కడ తయారు చేయబడింది దాని బంగారు శాతం ఎంత క్యారెట్ ఎంత పని యజమాని పేరు మొదలైనవి అన్ని ఉంటాయని అన్నారు. అంతేగాక ఎఫ్ ఎస్ ఏఐట్రేడ్ మార్క్ ఉన్న ఆహార వస్తువులను పానీయాలని వాడాలని, ఎలక్ట్రానిక్ గూడ్స్ ఇస్త్రారా వస్తువులకు కూడా ఐఎస్ఐ మార్క్ ఉంటేనే కొనాలని అట్లే విత్తనములు ఇద్దరు వస్తువుల కూడా ఆగ్ మార్క్ మార్కు ఉంటేనే కొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్, ఉమ్మడి జిల్లా వినియోగాల మండలి అధ్యక్షులు కే దామోదర్, శ్రీనివాసరావు, బండ వరంగల్ జిల్లా బాధ్యులు వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, కే లక్ష్మయ్య, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, మహిళా విభాగం నుండి అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, గుడి అరుణ, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, డ్వాక్రా మహిళల నాయకురాలు మాధవి, ప్రతిభ కుట్టు శిక్షణ కేంద్రం నుండి గిరగాని స్వాతి, షరీఫా, శిరీష మొదలైన మహిళలు 300 మంది పాల్గొన్నారు.

# పారిశుద్ధం లేని సమాజం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి

**నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త**

పారిశుద్ధం లేని సమాజం కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులచే ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని 99 రోజులు కొనసాగే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో పారిశుద్ధం నిర్మూలనకు ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని అదేవిధంగా విద్యార్థుల ఉత్తమ బోధనకు కృషి చేస్తూ భవిష్యత్ తరాలకు నాంది



కావాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో పరిశుధ్య నిర్మూలనకు ఉపాధ్యాయ బృందం కంకణబద్ధులై ఒక ఉద్యమంలా కృషి చేస్తున్నారని అదేవిధంగా కొనసాగిస్తూ ప్రజాపాలనను విజయవంతం చేయాలని సూచించారు. సమాజంలో గురువులకు మంచి గుర్తింపు ఉందని, సమాజ సేవకు పాటుపడేవారు గురువులేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొర్ర సారయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# ఎల్లమ్మ బోనాలలో అపశృతి



**ఖానాపురం, మార్చి10, ప్రభాతవార్త**

మండలంలోని చిలకమ్మనగర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులందరూ ఉదయం నుండి ఎల్లమ్మ బోనాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. సాయంత్రం బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులందరూ ఎల్లమ్మ కథ వినడానికి గుంపులుగా ఉండగా ఒక వ్యక్తి నోటిలో డిజిల్ పోసుకొని సరదగా పైకి ఉదుతుండగా ప్రమాదవశాత్తు కొందరి మీద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. నాజితండా గ్రామానికి చెందిన దేవేందర్, బుజ్జి, పూల్యాలకు తీవ్ర గాయాలు కాగా వీరిని వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలి

**దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మాత శిశు సంరక్షణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిచేలా చేయాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి వివరించారు. బాలింతల సందర్శన క్రమంతప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రావాణా సౌకర్యం, మందులు అందిస్తుందన్నారు. గర్భవతుల నుండి రక్తపూత పరీక్షలు చేసి టి హాబ్కు పంపించాలన్నారు. తలసేమియా ఉన్న గర్భవతులను గర్తించవచ్చు అన్నారు. తలసేమియా అనే వ్యాధి నుండి కాపాడవచ్చున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉండి వడ దెబ్బరాకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్వీరాజ్, వనమాల దుర్గారాణి, సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, ఎల్టి స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, విజయలక్ష్మి, సునీత, రజిత, బుజ్జమ్మ, కోమల, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుపై రైతులకు అవగాహన

**నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త**



గ్రామంలో వరంగల్ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుపై అవగాహన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో కూరగాయల సాగు, నీటి ఎరువుల సమర్థ వినియోగం, కలుపు నియంత్రణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. గ్రామ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉద్యాన పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని కూరగాయల సాగును విస్తరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చంద్రుగొండ గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు. ఉద్యాన శాఖ భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పై మార్గదర్శకత్వం అందిస్తుందని అధికారులు తెలిపారు.




## గంగారంలో డ్రైనేజీ కాలువల పూడికతీత

**కాటారం, మార్చి 10, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల్లోని డ్రైనేజీ కాలువలను గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రం చేశారు. ప్రభుత్వం సూచించిన పది ముఖ్యమైన అంశాలలో మొదటిదైన పరిసరా పరిశుభ్రత కింద పనులను చేపట్టారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలవకుండా ఉండేందుకు, దోమల వ్యాప్తిని అరికట్టి పీజనల్ వ్యాధులు రాకుండా చూడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. గంగారం సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ పర్యవేక్షణలో కాలువలలోని పూడికను తొలగించి, బ్లీచింగ్ పౌడర్‌ను చలింలనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగే ఈ 99 రోజుల ప్రంణాళికలో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా ఈ ప్రణాళిక ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యం

**-మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్**

**-గుండ్రాత్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు..**

**-75 గేదేలు, ఆవులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

**కాటారం, మార్చి 10, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో గ్రామంలోని సుమారు 75 గేదేలు, ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ పశుపోషకులను ఉద్దశించి మాట్లాడుతూ..పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ వ్యాధి సోకితే పశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, పాల ఉత్పత్తి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు. వర్షాకాలం, చలికాలం వంటి సమయాల్లో ఈ వ్యాధి ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కావున ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానా బేగం, స్థానిక రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.




## ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు
# సమర్థవంతమైన సేవలు అందించగలరు

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో మెడికవర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షి ంచుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ఈ మెగా ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో




మెడికవర్, ప్రభుత్వ వైద్య బృందం రక్తపోటు, షుగర్, గుండె, కంటి సంబంధిత పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉద్యోగులకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, ఎల్.విజలకీ ్ష్మ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా.మధు సూదన్, ఫణి కుమార్, డాక్టర్ వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, స్వాతి టీజీఓ ప్రతినిధులు, మెడికవర్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

**కాటారం, మార్చి 10, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణ తరగతులు మొదలయ్యాయి. 12 పంచాయతీల నుండి 106మంది వార్డు సభ్యులు హజరైనట్లు తెలిపారు. కాటారం నుండి 14, చిదినెపల్లి 10, ఇబ్రహీంపల్లి 10, చింతకాని 10, కొత్తపల్లి 10, ఆదివారంపేట 8, ప్రతాపగిరి 8, బయ్యారం 8, అంకుషాపూర్ 8, మేడిపల్లి 8, నస్తూర్‌పల్లి 6, మద్దులపల్లి నుండి ఆరుగురు హజరయ్యారు.

**-తొలి రోజు పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన..:** శిక్షణలో భాగంగా మొదటి రోజు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018పై సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల నిర్వహణలో వార్డు సభ్యులు పోషించాల్సిన పాత్ర, వారి విధులు, బాధ్యతలు మరియు పరిపాలన పరమైన అంశాలను నిపుణులు వివరించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, వాటి అమలు తీరుపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ ఐదు రోజుల శిక్షణా తరగతులలో టీఓటీ శిక్షకులు డి.రాజశేఖర్, పి.శ్రీనివాస్, ఏ.మహేష్, బి.దేవేందర్ రెడ్డిలు సభ్యులకు వివిధ అంశా లపై అవగాహన కల్పిస్తున్నారు. వార్డు సభ్యులు తమ గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## వీరాంజనేయస్వామి ఆలయంలో 500మందికి అర్థమండల దీక్షలు

**మహదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వీరాంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు మాడుగుల బాపు శర్మ, పవన్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం 500మంది భక్తులకు 21 రోజుల అర్థమండల దీక్షలు స్వామివారికి మాలధారణ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 2న హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకొని భారీగా అర్థమండల దీక్షలు వేసుకునే అవకాశం ఉందని అర్చకులు మాడుగుల బాపు శర్మ, మాడుగుల పవన్ శర్మ తెలిపారు.

## గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-అంగన్‌వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ**

**-ఘనంగా సీమంతం వేడుకలు**

**పలిమెల, మార్చి 10, ప్రభాతవార్త**



పలిమెల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్షి ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి గర్భిణీ స్త్రీలు, బాలింతలు ప్రభుత్వము అమలు చేస్తున్న ఒక్క పూట పోషకాహార భోజన పథకంను తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశాల్లో తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార ప్రాధాన్యం, తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. సమావేశంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, వారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ..గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్యం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వము అందిస్తున్న ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందుతూ వారి ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంగన్వాడీ టీచర్లు సుశీల, కిష్ట భాయి, సత్యవతి, ఆశా వర్కర్ పద్మ, వార్డు సభ్యులు కుమ్మరి రమేష్, జనగామ రాజేశ్వరి, తోలం నరసింహారావు, ఆలం ప్రశాంతి, పెద్దిశేఖర్, పెద్దిబాబు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్థులు హాజరై విజయవంతం చేశారు.

## పశువులకు ముందస్తు గాలికుంటు నివారణ టీకాలు

**మహాదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం కుదురుపల్లిలో మూడు నెలలు పైబడిన పశువులు, గేదెలకు మహాదేవపూర్ వెటర్నరీ అసిస్టెంట్ కస్తూరి నాగభూషణం గాలికుంటు నివారణ టీకాలు వేశారు, పశు గేదెలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని గ్రామస్తులకు సూచించారు, గాలికుంటు వ్యాధి రహిత గ్రామంగా కుదురుపల్లిని తీర్చిదిద్దాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి, నీర్ల లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

జనగామ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యేవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. మంగళవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను కలెక్టర్ ఆకస్మికంగా ధర్మకంచలోని కేంద్రాన్ని పరిశీలించారు. సంద్రంలో హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా సజావుగా నిర్వహించాలనిస్పష్టంచేశారు. విద్యార్థులకు తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.

## ప్రజలకు అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు

జనగామ కల్చరల్, మార్చి 10 ప్రభాతవార్త :



హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ సౌజన్యంతో జనగామలోని ఎస్ఎస్‌కె హాస్పిటల్లో ఆర్థోపెడికల్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయని యశోద హాస్పటల్ కన్సల్టెంట్ ఆర్థోపెరిడిక్ సర్జన్ డాక్టర్ మేడగం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆర్థోపెడిక్ సేవల గురించి వివరించారు. తాను భుజం, తొంటి, మోకాలు సంబందించిన సమస్యలతో బాధపడే వారికి చికిత్స అందించడం జరుగుతుందని, భుజం, మోకాలు, తొంటికి సంబందించిన అత్యాధునిక శస్త్రచికిత్సలు సౌత్ కోరియా ఇటలీ, దుబాయిలో శిక్షణ పొందానన్నారు. కార్పొరేట్ హాస్పటల్స్ అనగానే సామాన్యులు ఖర్చుకు బయపడే పరిస్థితి ఉంది, కానీ యశోద హాస్పటల్స్ ఆ భయాన్ని పోగొట్టేలా అడగులు వేస్తోందని, ఇతర హాస్పటల్స్‌కంటే అతి తక్కువ ఖర్చుతోనే అత్యాధునికి వైద్య సేవలు అందించడమే ప్రథమ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే జనగామ ప్రాంతానికి చెందిన పలువురికి యశోద హాస్పటల్లో విజయవంతంగా శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఎముకలు, కీళ్ల సమస్యలతో బాదపడే జనగామ ప్రాంత, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనగామ ఎన్ఎస్‌కె హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ బొల్లెపల్లి క్రిష్ణ అన్ని విధాలుగా సహకారం అందిస్తారన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో యశోద హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ ఉమేష్, కార్యనిర్వాహకులు సతీష్‌తో పాటు ఎన్ఎస్ కె హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరుప్పుల, మార్చి 10 ప్రభాతవార్త :



పశువులకు వ్యాపిస్తున్న పలురకాల వ్యాధుల నివారణకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి కోరారు. మంగళవారం పశువైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, దాని నివారణకోసం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శిల్ప, విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి, రైతులు నడిదే సోమిరెడ్డి, రాసాల ఐలయ్య, దుంపల బుజ్జయ్య, వార్డు సభ్యుడు గోడిశాల శ్రీనివాస్, నాయకులు, యువజన నాయకులు పత్తేపురపు శేఖర్, చిలుకూరి ఉమేష్, సందీప్, సంతోష్, సురేష్, సోమయ్య, అఖిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

జనగామ కల్చరల్, మార్చి 10 ప్రభాతవార్త :

జనగామలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను, గృహిణులను బాలాజీగ్రూప్ సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాశికంటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బుర్ర రమేష్, ప్రధానోపాధ్యాయులు మర్యాల రమేష్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. సమావేశానికి పీహెచ్డీ డాక్టరేట్ పొందిన గోల్డ్ మెడలిస్ట్ మాధంశెట్టి వరూధిని ముఖ్యఅతిథిగా, ఆత్మీయ అతిథిగా మాడిశెట్టి పద్మలు విచ్చేసి మహిళలను ఘనంగా సన్మానించి సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానిస్తున్న బాలాజీ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో సుజాత, మంజుల, లలిత, రజనీ, ఉమా, శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి, మమత, మాధవి, లత, శైలజ, గీత, కవిత, లక్ష్మి, శ్రీదేవి, సుజాత, వనజ ఉన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు



నెక్కొండ, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం, గంగదేవితండాలో దుర్గమ్మ బోనాల సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి విచ్చేసి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనతో పాటు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, సర్పంచ్ జాటోత్ కవిత, అఖిల్,మాజీ సర్పంచ్‌లు జాటోత్ హటియా నాయక్, వంగాల బాబు, బండారు సత్యం, వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు పొడువడంతో యువ రైతు మృతి

వర్ధన్నపేట/మార్చి 10 ప్రభాత వార్త

ఉప్పారపల్లి గ్రామానికి చెందిన యువరైతు అన్నారం రవి (36) ఫిబ్రవరి 25 న మొక్కజొన్న చెనులో నాగలి తో దున్నుతుండగా తన ఎద్దు తనని ఛాతీ భాగంలో , మెడ భాగంలో బలంగా పొడువడంతో ఇన్నిరోజులు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ ల్లో చికిత్స పొందుతూ నిన్న తుదిశ్వాస విడిచారు. మృతి తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రవికి భార్య ఒక అబ్బాయి(10),ఒక అమ్మాయి(7) ఉన్నారు.

## విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,మార్చి10,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలో విద్యుత్‌ఘాతానికి గురై ఒ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మంళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తాళ్లపూసపల్లి శివారు సర్వాపురం తండాకు చెందిన లకావత్ బాలరాజు(55) గత మూడు సంవత్సరాల క్రితం జీవనోపాది కోసం మహబూబాబాద్‌కు వచ్చారు. ఈ క్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అగ్గిపెట్టెల మిల్లు సమీపంలోని ఒ భవనంలో నిర్మాణ పనుల్లో భాగంగా ప్లంబర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, భార్య ఉన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఘనవీడ్కోలు

రఘునాథపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :



మండలంలోని మేకలగట్టు శ్రీబీళీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. కనకయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇల్లందుల రవి, ఉపసర్పంచ్ పండుగ హరీష్, పాఠశాల చైర్మన్ సాధికా, మాజీ సర్పంచ్ గడ్డమీద సంధ్యారాణి–కిరణ్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యుడు బొమ్మన భరత్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కనకయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ఇల్లందుల రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లి రావడానికి ఆటో సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉప సర్పంచ్ పండుగ హరీష్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే వర్ధంతిని గుర్తుచేస్తూ మహిళల విద్యకోసం ఆమె చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాల చైర్మన్ సాధిక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు.

## పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

నర్మెట, మార్చి 10 ప్రభాతవార్త :

నర్మెట్ట మండలంలోని ఇప్పలగడ్డ గ్రామంలో ప్రేమ విఫలంకావడంతో మనస్థాపం చెందిన యువకుడు పురుగుల మందుతాగి మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఇట్టబోయిన అనిల్ (20)



జనగామలోని ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడని, మంగళవారం ఉదయం బావిదగ్గరకు వెళ్తున్నాఅని చెప్పివెళ్లి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తండ్రి అబ్బయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని స్థాపించాలి




దుగ్గొండి,మార్చి 10,ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని స్థాపించాలని లీగల్ స్పోర్ట్స్ హైద్రబాద్ డిఎస్పీ మధుమోహన్‌రెడ్డి అన్నారు.మండలంలోని గిర్నిబావి



మహాత్మ గాంధీ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల దుగ్గొండి,నాచినపల్లి,వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్టపై సమావేశం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకోని మంచి ఫలితాలు వచ్చే విధంగా చేయాలన్నారు.డ్రగ్స్‌కు బానిస అయి జీవితంను నాశనం చేసుకోవద్దన్నారు.డ్రగ్స్‌కు అలవాటు పడితే కోపం,ఏకగ్రత ఉండదన్నారు.18 సంవత్సరాలలోసు ఉన్న పిల్లలకు సిగరేటు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సాయిరమణ, ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, సతీష్, జ్యోతిలక్ష్మి, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపిడిఓ అరుంధతి, సర్పంచ్ పెండ్యాల రాజు, కామిశెట్టి ప్రశాంత్,పోలీసులు రంజిత్‌కుమార్, శ్రీనివాస్, అశోక్, రఘుపూర్ణచందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులకు ఆటవస్తువులు అందజేశారు.

## ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి



దుగ్గొండి,మార్చి 10,ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని స్థానిక సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్,పంచాయితీ కార్యదర్శి స్పందన అన్నరు.మండలంలోని మర్రిపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.గ్రామంలో వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.ఇంటి పన్ను,నల్ల పన్నులు వందశాతం పూర్తి చేయాలన్నారు.పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.పలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డుమెంబర్లు కుక్కముడి కవిత, కుక్కముడి లత, రాజేందర్, రాదారపు అశోక్, డ్యాగం రాణి, గాజు శివాజీ, ఎరుకల పద్మ,సీఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికకు 2కే రన్

**2కే రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**
**ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు విజయవంతం చేయాలిని సూచన.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ములుగు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నగరంలో "2కే రన్" నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్-బండారుపల్లి రోడ్డు వద్ద నుంచి ప్రారంభమైన ఈ పరుగును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ నుంచి ప్రధాన రహదారి మీదుగా జీవాంతరావుపల్లి ఎక్స్ రోడ్డు వరకు వెళ్లి తిరిగి ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వద్దకు చేరేలా 2కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు



ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మక కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్దఎత్తున మేలు చేకూరేలా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాలని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది ములుగు మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే వైద్యశాఖతో సమన్వయం చేసుకుని మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి

**:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెంకటాపూర్ మండల కేంద్రంలో, తో పాటు నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె గ్రామాలలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. ఏ కారణాల చేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ మిల్కురి ఐలయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. హాజరు వివరాలు, సీసీ కెమెరా పని తీరు, త్రాగు నీరు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ములుగు వార్త

# ప్రజలకు సులభంగా ప్రభుత్వ పథకాలు చేరాలి.

**మార్చి 12న ప్రజాప్రతినిధులకు శిక్షణ: సీఎస్ రామకృష్ణారావు.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త ,** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత సులభంగా చేరేలా చర్యలు తీసు కోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా






కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మార్చి 12న సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల పాత్రపై చర్చించి పలు సూచనలు చేశారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో కీలకమని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. మార్చి 12న జరిగే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.

# విద్యుత్ బిల్లులపై అప్రమత్తంగా ఉండాలి

**.నకిలీ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌పై జాగ్రత్తగా. ఎస్ఈ ఏ.ఆనందం**

**ములుగు, మార్చి 10:ప్రభాత వార్త ,** విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ బిల్లుల పేరుతో వచ్చే నకిలీ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు విద్యుత్ బిల్లు చెల్లించలేదని చెప్పి ఫోన్ కాల్స్, లింకులు పంపుతూ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. వినియోగదారులు అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, యాప్‌లు డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్తగా



వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని చెప్పారు. విద్యుత్ సరఫరా, బిల్లులకు సంబంధించిన సమస్యలు ఉంటే టిజిఎన్పిడిసిఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సమాచారం పొందాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. ఆనందం తెలిపారు.

# ఓపెన్ వెల్ మోటారు చోరీ...!

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : :** మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తన ఓపెన్ వెల్ మోటారును దొంగిలించారని రైతు కేతిరి బిక్షపతి తెలిపారు. గ్రామంలోని గంగిరెడ్డులగూడెం సమీపంలోని చిన్నమాటు వద్ద మోరంచ నీటిని వినియోగిస్తూ మూడు ఎకరాలు సాగు చేసేందుకు టెక్స్ మో కంపెనీకి చెందిన 45వేల రూపాయల విలువగల ఓపెన్ వెల్ మోటార్ను ఏర్పాటు చేసుకున్నానని దానిని ఆదివారం రాత్రి పైపులు నరికి దుండగులు మోటారును ఎత్తుకెళ్లారని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధిత రైతు బిక్షపతి తెలిపారు. ఇప్పటికే లక్ష్మీదేవి పేట పరిధిలో మోరంచ వెంట ఉన్న మోటార్లలో గతంలో చాలావరకు దొంగిలించడం, విద్యుత్ స్టార్టర్లను, వైర్లను ఎత్తుకెళ్లిన సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని రైతు పేర్కొన్నాడు.

# రస బసతో ముగిసిన గ్రామసభ

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

పసర నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రెండవ గ్రామ సభ సర్పంచ్ నిర్వహించగా, పలు సమస్యలపై చర్చ నిర్వహించగా అందులో ప్రధానమైన సమస్య స్ట్రీట్ లైట్ కొనుగోలుకు సంబంధించి 490 లైట్లు కొనుగోలు చేయగా అందులో 340 మాత్రమే రికార్డులో చూపించడంతో, ఈ సమస్యకు సంబంధించి గ్రామ సభలో వార్డ్ నెంబర్లు ప్రశ్నించగా పొంతనలే లేని సమాధానము సర్పంచ్ సెక్రెటరీ ఇవ్వడంతో, గ్రామ ప్రజలు వాపోయారు.(100) వాట్స్ లైట్ ఒకటి 3570 రూపాయల ఖరీదు చేశామని, అలాగే(50) వాట్స్ లైట్ ఒక ఒక దానికి 2150 రూపాయలు అని,36 వాట్స్ లైట్ లైట్లకి ఒకటి 1530,మొత్తం ఖర్చు 10,78,380. రూపాయలు ఖర్చు గ్రామసభలో ప్రజల సమక్షంలో ఖర్చు చేసినామని చూపించారు.కానీ వాటి అసలు రేటు100| 1990/ 50| 1090/ 36| 739/ఈ ఖర్చులకు సంబంధించి గ్రామ ప్రజలు. సర్పంచ్ మరియు కార్యదర్శిని, సర్పంచ్ నీ ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలతో దాటవేసే ప్రయత్నం చేశారు. గ్రామంలో సమస్య రోజుకు విపరీతమై పోతుందని, సభ దృష్టికి తీసుకురాగా ఇంత బాగోతం జరుగుతున్న పట్టించుకోని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాధనాన్ని ఇష్టం వచ్చిన ఖర్చులు చూపుతూ ప్రజాదనాన్ని దోచుకునే ప్రయత్నం జరుగుతుంది. కావున ఇట్టి విషయాన్ని కలెక్టర్ దర్యాప్తు చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బి ఆర్ఎస్ పార్టీ మరియు




పసర గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. పసర నాగారం మాట్లాడుతూ, 15 ఫైనాన్స్లో 42 లక్షల రూపాయలు వచ్చాయని, నూతన పాలకవర్గం తీర్మానం ప్రకారమై, గ్రామసభలో ప్రజల ఆమోదం పొందిన తర్వాతనే ఎవరికి వారికి వారికి బిల్లులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభలో ప్రజల తీర్మానం మేరకు లైట్ల విషయంలో నూతన పాలకవర్గం, ప్రజల అభిప్రాయం మేరకు, వార్ల నిర్ణయం ప్రకారమే తీర్మానం చేయడం జరుగుతుందని సెక్రటరీ శరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం వాట్స్ సభ్యులు, కత్తుల సారయ్య, బక్క సరిత, మాజీ ఎంపీటీసీ లకావత్ చందులాల్,మాజీ ఎంపీటీసీ వెలిశాల స్వరూప, మాజీ వాట్సప్ చూడు మాజీ వార్డ్ సభ్యుడు ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివరెడ్డి, తక్కలపల్లి దేవేందర్రావు,సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, చల్లపాండు, చెరుకు ప్రవీణ్, కుమార్ గౌడ్, పున్నం,తదితరులు పాల్గొన్నారు




## నర్సరీలలో పూల పండ్ల మొక్కలను పెంచాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** : గ్రామాలలోని నర్స రీలలో గ్రామ ప్రజలకు అవసరమయ్యే పూల, పండ్ల మొక్కలతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగే చెట్లను పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ నర్స రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలు పూల మొక్కలు మరియు రోడ్డు ఇరువైపుల నాటే మొక్కలను పెంచాలని ప్రతిరోజు రెండుసార్లు నీరు పోయాలని తెలిపారు. అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున అన్ని గ్రామాలలో నీడ కోసం షెడ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ గిరిబాబు, ఎంపీడీవో మూడు రాజు, ఏపీవో మాలోతు రాజు, పంచాయతీ కార్యదర్శి రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ రామాచారి పాల్గొన్నారు.

# వీధిలైట్ల కొనుగోలులో ఆరు లక్షల అవినీతి...

గ్రామసభ ఆమోదం లేకుండా 2 లక్షలు డ్రా..

ట్రాక్టర్ డీజిల్ లో అడ్వాన్స్ పేరుతో 80 వేల రూపాయలు మాయం....

వార్డు సభ్యులకు సంబంధం లేకుండా సర్పంచ్ ఇష్టారాజ్యం...

నిలదీసిన గ్రామ ప్రజలు విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్..



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల పరిధిలోని పసర గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎజెండా ప్రవేశపెట్టగా గ్రామ సమస్యలపై ప్రజలు ఎకరువు పెట్టారు.గ్రామ వీధి లైట్ల కొనుగోలులో జరిగిన అవకతవకలపై ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామంలో 490 వీధిలైట్లు కొనుగోలు విషయంలో ప్రస్తుత మార్కెట్లో 1900 కు వచ్చే వీధిలైట్లని 3740 రూపాయలకు కొనుగోలు చేయడం జరిగింది. ఈ విషయంలో ఆరు లక్షల రూపాయల అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆరో పించారు. అదేవిధంగా 490 లైట్లకు గాను 350 లైట్లు మాత్రమే తీసుకు వచ్చి 150 లైట్లు స్వాహా చేశారు. అదేవిధంగా ట్రాక్టర్లకు డీజిల్ పోసే విషయంలో రోజుకి మూడు లీటర్లు మాత్రమే ఖర్చవుతుండగా 10 లీటర్లు పోసినట్టు రికార్డు చేసుకుని రెండు నెలల్లో రెండు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారు. గతంలో రెండు సంవత్సరాలకు ట్రాక్టర్ డీజిల్ ఖర్చు 4 లక్షల రూపాయలు కాగా ఈ పాలకవర్గం వచ్చిన తర్వాత రెండు నెలల్లో రెండు లక్షల రూపాయలు డీజిల్ పేరుతో స్వాహా చేయడం పట్ల ప్రజలు నిలదీశారు. ప్రశ్నించిన వార్డు సభ్యునిపై సర్పంచ్ అర్స్మెంటు కేసు పెడతానని బెదిరించిందని వార్డు సభ్యుడు గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామసభ ఆమోదం లేకుండా ఇస్తానుసారంగా ఖర్చు చేసినట్లు తెలిపారు. కొంతమంది వార్డు సభ్యులు సభ వేదిక నుండే సర్పంచ్ మాకు సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని గ్రామస్తులు పోడియం వద్దకు దూసుకు వచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు పంచాయతీ అధికారులను నిలదీశారు. ఒక దశలో సభలో గందరగోళ వాతా వరణం నెలకొన్నది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల ప్రజలు మండిపడ్డారు. రెండు నెలలు కాకముందే పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి ఎంతో అభివృద్ధి చేస్తుందని ఓట్లు వేసి ఎన్నుకుంటే ఇదేనా చేసేది అని నిలదీశారు. గ్రామంలో పారిశుధ్యం పడకేసిందని అన్నారు . పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడంలేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం విఫలం చెందిందని ప్రజలు ఆరోపించారు. సోషల్ మీడియాలో ప్రచారానికి పరితమయ్యారని విమర్శించారు. వెంటనే సంబంధిత సర్పంచ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామసభ తీర్మాణం చేసింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పసర పంచాయతీలో అవినీతిపై విచారణ జరిపించాలి... సిపిఎం పసర గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచ్ గా అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే లక్షలాది రూపాయలు దుర్వినియోగానికి పాల్పడి వారి నిరస్వరూపాన్ని బట్టలు చేసారని వారు విమర్శించారు. పాలకవర్గంలో ప్రశ్నించిన వార్డు మెంబర్లపై అరాస్మెంట్ కేసు పెడతానని బెదిరించడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. బెదిరింపులతో పాలన కొనసాగించలేరని అన్నారు. లైట్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టాక్టర్ డీజిల్ పేరుతో 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామసభ ఆమోదం లేకుండా రెండు నెలల్లో డీజిల్ పేరుతో రెండు లక్షలు కాజేయడం రోజుకి 80 కిలోమీటర్లు తిరిగినట్లుగా తప్పుడు లెక్కలు చూయించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వెంటనే వాటిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## రామప్పలో ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి బృందం...

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం అయిన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని మంగళవారం ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి లో జరుగుతున్న పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా రామప్ప దేవాలయాన్ని స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందం దర్శించుకున్నారు. ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ సాయి నిరంజన్ ఆధ్వర్యంలో సింగరేణి డిస్ట్రిక్ట్ నుండి వివిధ ఏరియాలో నుండి తరలివచ్చిన పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ శ్రీరామలింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి ఆలయ చరిత్రను మరియు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ లీడర్స్ శ్రీనివాసారావ్, స్వామి, మాస్టర్స్ రమేష్, కుమార్, భాస్కర్, శైలజ, ప్రకాష్, సుమన్ , నీలిమ , దిలీప్ పాల్గొన్నారు.

# హెల్మెట్ బరువు కాదు బాధ్యత.

ప్రతీ ఒక్కరూ భాధ్యతగా వ్యవరించాలి.

ఏటూరునాగారం సి ఐ శ్రీనివాస్. ఎస్ ఐ టీవిఆర్ సూరి.

**మంగపేట మార్చి౧౦, ప్రభాతవార్త.** ప్రాణాల మీద భాద్యత, బయటికి వస్తే కుటుంబ సభ్యులు గుర్తుందాలని ఒక్కరూ రోడ్డు భద్రత పాటిస్తే సురక్షిత ప్రయాణాలు సాగించవచ్చని ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి అన్నారు. మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి ఆధ్వర్యంలో మంగళవారం మంగపేట మండలంలోని చుంచుపల్లిలో డ్రగ్స్, రోడ్డు భద్రతపై స్థానికులకు, వాహనదారులకి అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఏ. శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడారు. కొందరు రోడ్డుపై ప్రమాదం అని తెలిసి కూడా అతివేగంగా వాహనాలు నడుపుతుంటారు. సాధారణంగా అతి వేగం, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను ఇష్టం వచ్చినట్లుగా నడపడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ తో విలువైన ప్రాణాలు కోల్పోవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఇస్తే తల్లి దండ్రులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. చారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రోడ్లపై బైక్ రేసింగ్లు చేయరాదని, లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యాహరించాలని సూచించారు.



### ప్రమాద మరణ బీమా కింద రూ.1 కోటి

# చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిన యు.బి.ఐ

**మార్చి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

టి.జి.ఎస్.ఆర్.టి.సి , పరకాల డిపోకు చెందిన కోచ్ బిల్డర్ దివంగత పి. రవి 0103 2025న అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణించగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( యు బి ఐ ) వారు ప్రమాద మరణ బీమా క్లెయిమ్ కింద రూ.1 కోటి విలువైన చెక్కును ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను సమక్షంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ టి. కామేశ్వర్ రావు, మరియు యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి. కమలాకర్ కలిసి దివంగత పి. రవి కుటుంబ సభ్యులకు మంగళవారం హనుమకొండ లోని యు.బి.ఐ మెయిన్ బ్రాంచ్ లో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను



మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రతినిత్యం ప్రమాదం జరగకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు తమ కుటుంబ భద్రత దృష్ట్యా బీమా పథకాలను వినియోగించుకోవడం చాలా అవసరమని తెలిపారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులు యూనియన్ బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీ రేట్లతో అందిస్తున్న గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, విద్యా రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. సంస్థ ఎండి ఆదేశానుసారం అకౌంట్ లేని ప్రతి ఆర్టీసీ ఉద్యోగి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ అకౌంట్ ఓపెన్ చేయాలని అన్నారు. అప్పుడు మాత్రమే అనుకోకుండా ప్రమాదవశాత్తు వారికి ఏమైనా జరిగి మరణిస్తే ప్రమాద బీమా కింద యు బి ఐ వారు కోటి రూపాయలు నామినీకి అందజేస్తారని అన్నారు. కాబట్టి యు.బి.ఐ లో అకౌంట్ లేని ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఎకౌంటు ఓపెన్ చేయాలని రీజనల్ మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, పరకాల డిపో మేనేజర్ రామ్ ప్రసాద్, వరంగల్1 డిపో మేనేజర్ శ్రీమతి పి. అర్పిత, పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, అకౌంట్స్ ఆఫీసర్ ఎల్. రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.




## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శం

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 10**



సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతిరాయపర్తి: మహిళా విద్యకు అంకితమైన సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాడిన మహానీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గ్రామ ప్రథమ పౌరురాలు గారే సహేంద్ర బిక్షపతి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి పురస్కరించుకొని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామ సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆమె చేపట్టిన విద్య ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య స్వతంత్రం సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తన జీవితంలో ఆచరించాలని ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతిని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్ , పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, దళిత రత్న అయిత మల్లేష్, వార్డ్ మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, దొంత మల్ల భీమేష్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, దళితరత్న పోలేపాక బిక్షపతి, బిల్ కలెక్టర్ కారుబోతుల రామచంద్రయ్య, కొండేటి రాజు, పిల్లి రాజు, భద్రయ్య, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగి నిజాయితీ

### బస్సులో దొరికిన పర్సును నిజాయితీగా డిపోలో అందజేత

**మార్చి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



పోలసాని సరిత అనే ప్రయాణికురాలు వరంగల్ 2 డిపోకు చెందిన బస్సులో గత రెండు రోజుల క్రితం జనగామలో ఎక్కి హనుమకొండలో దిగి తన యొక్క పర్సును బస్సులో మర్చిపోయి వెళ్ళిపోయినది. ఆ పర్సన్ గమనించిన ఆర్టీసీ ఉద్యోగి నిజాయితీగా డిపో అధికారులకు అందజేశాడు. ఆర్టీసీ అధికారులు ఆ పర్సును పరిశీలించి అందులో ఒక ఆధార్ కార్డు, రూపాయలు 5200 క్యాష్ ఉండటాన్ని గమనించి ఆధార్ కార్డు ఆధారంగా సంబంధిత ప్రయాణికురాలికి ఫోన్ చేసి డిపోకు పిలిపించి అట్టి పర్సును దానిలో ఉన్న ఆధార్ కార్డు, రూపాయలు 5200 క్యాష్ ను ఆ ప్రయాణికురాలు పూలసాని సరితకు డిపో మేనేజర్ సమక్షంలో అందజేశారు. ఆ ప్రయాణికురాలు సంతోషించి ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ ఎం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, డిసి నరసయ్య, కంట్రోలర్ జితేందర్ రెడ్డి, ఏడిసి శ్యామ్ సుందర్, సెక్యూరిటీ కానిస్టేబుల్ జి. ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి పాఠశాల సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం

**భీమదేవరపల్లి: మార్చి 10(ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవి) పాఠశాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులతో మాట్లాడిన మంత్రి, వచ్చే నాలుగు రోజులు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంత్రి పరిశీలించారు. భోజన నాణ్యత, వంటశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవి విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో సత్సంభాషణ జరిపి వారి చదువులు, వసతి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాసానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డీఈఓ సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణకు పశువులకు టీకాలు

**శాయంపేట, మార్చి 10,(ప్రభాతవార్త)**



శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. పశువైద్య అధికారి డాక్టర్ ఎం. సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల పశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ రమేష్ బాబు, జేవివో రవి, వి ఏ సదానందం రైతు సోదరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**ధర్మసాగర్, మార్చి 10 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నార్కోటిక్ ఎస్సై లోకం సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు మరియు సమాజంపై వాటి ప్రతికూల ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి-ఏలియా, ఎస్సైలు నర్సింగరావు, దిలీప్, పోలీస్ సిబ్బంది, రవీందర్ చారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గంగారపు శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, గ్రామ స్తులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, మెటీరియల్ పంపిణీ

**ధర్మసాగర్, మార్చి 10 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి తంగళ్ళపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ధైర్యంగా, క్రమశిక్షణతో సిద్ధమవ్వాలని సూచించారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడాలీ లక్షి ్మ, ఉప సర్పంచ్ జోగాల రాజేందర్ , గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించిన తంగళ్ళపల్లి సురేష్‌కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## నాగుర్ల వెంకన్న జన్మదినంపండ్ల పంపిణీ

**శాయంపేట, మార్చి 10,(ప్రభాతవార్త)**

శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సామాజిక సేవకుడు అమ్మ అశోక్ రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ అశోక్ మాట్లాడుతూ వెంకన్న తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. ఆయన మరెన్నో జన్మదినాలు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

**ఈగల్ ఫోర్స్ యువత డ్రగ్స్ కి బానిస కావొద్దు**

**చైర్మన్ సారంగపాణి**

**జీవితం ఎంతో విలువైనది**

**తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చవద్దు**

**నార్కోటిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**

**యుక్తవయస్సులో చదువు పై ఫోకస్ అవసరం**

**ఏసీపీ అంబటి నర్సయ్య**

వర్ధన్నపేట/మార్చి 10 ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, యువతను, చిన్నారులను మాదకద్రవ్యాల మహమ్మారి నుండి రక్షి ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం



బిగించింది. తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ నేతృత్వంలో 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా వర్ధన్నపేట వివేకానంద విగ్రహం నుండి ఎం.ఎం.ఆర్ ఫంక్షన్ హాలు వరకు డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని ఇల్లంద, కట్ర్యాల, ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎం.ఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రగ్స్ పై యువతకి, విద్యార్థులకు పాఠశాల దశలోనే అవగాహన కల్పించడం మంచి పరిణామమని కొనియాడారు. పిల్లలు ఉన్నతమైన లక్ష ్యాలు ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును గొప్ప గా మలిచేందుకు తల్లిదండ్రులు పాత్ర కీలకమని ఆయన అన్నారు. అనంతరం వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య !! నార్కోటిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని సమాజంలో యువత, చిన్నారుల రక్షణే ప్రథమ ప్రాధాన్యత అని మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాల వైపు పయనించి డాక్టర్, ఇంజనీర్, టీచర్, శాస్త్రవేత్త, లాయర్ వంటి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1908ఫిర్యాదు చేస్తే మీ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచబడతాయని, అంతేకాకుండా సరైన సమాచారం అందించిన వారికి తగిన ప్రోత్సాహకాలు కూడా అందజేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్,పట్టణ యువతకు క్రికెట్ వాలీబాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, తహశీల్దార్ విజయసాగర్,ఎంపీడీఓ వెంకటరమణ,ఎస్.ఐ లు సాయిబాబు ,రాజు,కౌన్సిలర్స్ పాపారావు, వాణి, ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య, అంబేద్కర్ నగర్ సర్పంచ్ రాజు, కట్ర్యా!! లఉప్పరపల్లి సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువత పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

వర్ధన్నపేట/మార్చి 10 ప్రభాత వార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల అభివృద్ధి మరియు వసతుల మెరుగుదలే లక్ష ్యంగా సిబ్బంది, విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలోని సైన్స్ ల్యాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలోని పుస్తకాలను శుభ్రపరిచి, వాటిని క్రమ పద్ధతిలో అమర్చారు. కళాశాల ఆస్తుల పరిరక్షణలో భాగంగా ఫర్నిచర్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వివిధ విభాగాలకు అనుగుణంగా కొత్త నేమ్ బోర్డులను అమర్చి, విద్యార్థులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య మాట్లాడుతూ కళాశాల ప్రగతిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు, సిబ్బంది సేవా దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రాజు, డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ కే. సంధ్య, డాక్టర్ బి. శ్వేత, కే. జ్యోత్స్న దేవి, డాక్టర్ బి. విష్ణుకుమార్, డాక్టర్ జి. రజిత, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ పి.ఇ. సుధారాణి. లైబ్రరీ ఇన్చార్జ్, అడ్మినిస్ట్రేటివ్ (నాన్ టీచింగ్) సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై పక్కరైతు మృతి

గీసుగొండ ప్రభాతవార్త.



అడవి పందుల బారి నుండి మొక్కజొన్న పంటను రక్షి ంచుకునేందుకు బండారు కొమురయ్య కొత్తపేట గ్రామస్తుడు మొక్కజొన్న చుట్టూ విద్యుత్తు తీగలను అమర్చాడు.అదే సమయంలో మొగిలిచర్ల గ్రామానికి చెందిన గాద శ్రీను తన చేను వద్దకు వెళ్లే క్రమంలో కొమురయ్య అమర్చిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయం తెలిసిన తన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ, ఆగ్రహించి మృతదేహాన్ని కొమురయ్య ఇంటిముందు వేసి ధర్నా చేపట్టారు. ఈ విషయం తెలిసిన వెంటనే కొమురయ్య వారి ఇంటి సభ్యులు తాళం వేసి పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని మొగిలిచర్ల సర్కిల్ వద్ద రుద్రమదేవి విగ్రహం వద్ద వేసి ఆందోళన చేపట్టారు కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఘటన సమాచారము తెలిసిన ఎనుమాముల పోలీసులు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని స్థాపించాలి

**నార్కోటిక్ వింగ్ డిఎస్పి రమేష్**

గీసుగొండ ప్రభాతవార్త.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మండలములోని ధర్మారం హైస్కూల్లో నార్కోటిక్ డిఎస్పి రమేష్ ఈరోజు నిర్వహించి పాఠశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు.వీరు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎవరు కూడా ఇలాంటి వ్యసనాలకు బానిసలు కావద్దని ,వీటి నిర్మూలన యువతతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల ఎంఈఓ రవీందర్, ఉపాధ్యాయులు ,ఎమ్మార్వో ఎండి .రియాజుద్దీన్, ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, ఏఎస్ఐ అనిల్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ

గీసుగొండ ప్రభాతవార్త.




వరంగల్ జిల్లాలోని 15 వ డివిజన్ మొగిలిచర్ల ఉన్నత పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులకు30 మందికి " బర్న్ ఫర్ నీడ్ ఫౌండేషన్" కు చెందిన గ్రామస్థుడు ఖిబొట్టు వినయ్ ఖిఆధ్వర్యంలో ఈ పంపిణీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు అనిత ,నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యుడు బరుపటి అనిల్ కుమార్ చేతుల మీదుగా పరీక్షా సామాగ్రిని అందించారు. బొట్టు వినయ్ మాట్లాడుతూ మన పాఠశాలలోని విద్యార్థులందరు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకి ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## మండలాభివృద్ధికి కలసి పనిచేద్దాం

**-కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు**

చిన్నగూడూరు,మార్చి10,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండల అభివృద్ధికి అందరం కలసికట్టుగా పనిచేద్దామని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక దాశరథి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పుడు 11గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు మండల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ ఎమ్మెల్యేను అప్రతిష్ట పాలు చేసే విధంగా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తెం రమేష్, జయప్రకాష్, రవి, కర్ణాకర్, చందు లాల్, ఉప సర్పంచ్ గాడిపల్లి జీవన్, వార్డు సభ్యులు రవి, కిరణ్, శేఖర్, జంపన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకన్న, మోహన్, ఉపేందర్, వెంకన్న, రామన్న, నిరంజన్, నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి అనుచరులది అత్యుత్సాహంఅధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలది దిగజారుడు తనం

**కాంగ్రెస్ పార్టీలో బీజేపీ నేతలు ఎవరు చేరలేదు**

**బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్**

వరంగల్ మార్చి 10 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గం అధికార కాంగ్రెస్ పార్టీలో మంత్రి అనుచరులు అత్యుత్సాహం ప్రదర్శించడం హాస్యాస్పదమని బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ అన్నారు. ఇటీవల 20 వ డివిజన్లో బిజెపి బిఆరెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో చేరారని సామాజిక మధ్యమాల్లో పెట్టిన పోస్టులను అయన ఖండించారు. ఈ సందర్భంగా అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒక్క బిజెపి కార్యకర్త కూడా పార్టీని వదిలి పోలేదని స్థానిక మంత్రి కొండ సురేఖ అనుచరులు చేసిన ప్రకటన పూర్తిగా అబద్ధమని అన్నారు. బిజెపి ప్రజల్లో బలంగా ఉందని తెలిసి మంత్రి అనుచరులు ప్రకటన చేయడం హాస్యాస్పద్ధం అన్నారు. డివిజన్లో అధికార పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ప్రతీ పక్షాళపై బురద జల్లడం మంచిది కాదని ప్రజల్లో పలుచన కావద్దని హితువు పలికారు. ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలో కార్యకర్తలు నాయకులు నలిగి పోతున్నారని గుర్తు చేశారు. ఇలాంటి ప్రకటనలు చేసి పార్టీ మంత్రి పరువు తీయొద్దని సూచించారు.



## సజావుగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు: డీఐఈఓ

**జనగామ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :**

జిల్లావ్యాప్తంగా పదవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 16పరీక్షా కేంద్రాలలో పదవరోజు రెండవ సంవత్సరం జనరల్ 3114మంది విద్యార్థులకు గాను 43మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3071 (98.61శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 992మంది విద్యార్థుల హాజరుకు గాను 43మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 879 (95.33శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4036మంది విద్యార్థులకు గాను 86మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 3950 (97.86శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షా కేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. రెండవ సంవత్సరం పరీక్షలు సజావుగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీలు

**- మత్తుపదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే అందరిలక్ష్యం కావాలి**

**-ఈగల్‌ఫోర్స్ ఎస్పీ (నార్కోటిక్) సీతారామ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జనగామ నెహ్రూపార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సూర్యాపేట రోడ్డులోని ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు పోలీసులు విద్యార్థులతో కలిసి





డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారుఅనంతరం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారాం మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు. గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యంవంటి మత్తు పదార్థాలవల్ల కలిగే నష్టాలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై ఉండే కఠినశిక్షలను విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాలలు పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్‌ఫోర్స్ టోల్‌ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని సూచించారు.ఏసీపీ (ఐపీఎస్) నితిన్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల కలిగే శారీరక, మానసిక సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూడ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు తెలిసినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. డ్రగ్స్ రహిత తెలంగాణ స్థాపనకు తమ వంతుగా కృషి చేస్తామని విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీతేజ జనగామ ఎస్ఐలు భరత్, రితీష్, నర్సయ్య పోలీసు సిబ్బంది, జనగామ మున్సిపల్ చైర్మన్, కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ భూష పర్వతాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఈగల్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ విజయభాస్కరరెడ్డి, ఎస్ఐ ఎస్.కె.హమీద్, ఎంపిడివో మమత అన్నారు. మంగళవారం పోచన్నపేట, బచ్చన్నపేట, లింగంపల్లి ఆలింపూర్ గ్రామలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థులకు, విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోచన్నపేట, బచ్చన్నపేట, లింగంపల్లి ఆలింపూర్ గ్రామాల సర్పంచులు ఫీరోజ్,అల్వాల నర్సింగరావు, మద్దికుంట రాధరెడ్డి, పాకల నాగలక్ష్మీ, బచ్చన్నపేట ఉప సర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- దేవరుప్పులలో..:**

డ్రగ్స్‌ను అలవాటు చేసుకుని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్ట అనే కార్యక్రమం ఈగల్ ఫోర్స్ తెలంగాణ, దేవరుప్పుల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరప్పులలో పలు పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యువతకు మంచి భవిష్యత్తు ఉందని, డ్రగ్స్‌కు అలవాటుపడి తమజీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళుతున్న






విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రతినిత్యం ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం గౌడ్, దేవరుప్పుల పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, ఉపసర్పంచ్, డిప్యూటీ తహసిల్దార్ ఎంపీఓ, ఏవో, మెడికల్ ఆఫీసర్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

సమాజంలో మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలిస్తేనే సమాజం వికసిస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై బస్టాండ్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకూ అవగాహన ర్యాలీని స్థానిక ఎస్ఐ చింతా రాజు, నార్కోటిక్ ఎస్ఐ సుదర్శన్‌లతో కలిసి పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం ఎస్సై చింతారాజు, నార్కోటిక్ ఎస్ఐ సుదర్శన్లు మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అందరికీ అర్థంఅయ్యేలా కళా ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ.షన్ను, జీపీ పాలకవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మండలకేంద్రంలోని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- నర్మెటలో..:**

మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలని ఎస్సై నగేష్ అన్నారు నర్మెట్ట మండలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఈగల్ ఫోర్స్ హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో నర్మెట మండలంలో నర్మెట్ట, వెల్దండ, హనుమంతపూర్ మచ్చుపహాడ్ గ్రామాలలో అవగాహనలో భాగంగా పిల్లల భద్రత... డ్రగ్స్ కు అడ్డుకట్ట... అని విజయవంతంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈగల్ టీం ఏసిపి హరిచంద్రరెడ్డి, నర్మెట పోలీస్ సిబ్బంది, నర్మెట్ట తహసీల్దార్ రామానూజా చారి, డాక్టర్ సిద్దార్థ్‌రెడ్డి పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ అవేర్నె మైన్ ప్రోగ్రామ్స్ను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన రఘునాథపల్లి, కంచనపల్లి, ఖిలాషాపూర్, కోమళ్ల గ్రామాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో పిల్లల భద్రత, డ్రగ్స్ నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈగల్ పోర్స్ డీఎస్పీ. శివన్నాయుడు, జనగామ రూరల్ సిఐ ఎ.శ్రీనివాస్ రెడ్డి. స్థానిక ఎస్ఐ డి.నరేష్, రఘునాథపల్లి మండల తహశీల్దార్ పణికిషోర్, ఎంపిడిఓ శ్రీనివాస్, గ్రామాల సర్పంచ్లు, డాక్టర్లు. గ్రామ సెక్రటరీలు, ఫారెస్ట్ అధికారులు. అంగన్వాడీ సిబ్బంది. ఏఎన్ఎంలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- తరిగొప్పులలో..:**

మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీస్‌శాఖ సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు మరియాపూర్, సోలిపూర్, పోతారం గ్రామాలలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు గ్రామస్తులకే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు అర్జుల జ్యోతిరెడ్డి, సుంకు అంజయ్య, దండెం శ్రీనివాస్, ఎరువా సుజాత, శాఖల అధికారులు పాల్గొన్నారు.

**- చిల్పూర్‌లో..:**

చిల్పూర్ మండలకేంద్రంతోపాటు మల్కాపూర్, చిల్పూరు, ఫతేపూర్, దేశాయితండా గ్రామాలలో స్థానిక చిల్పూరు ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గంజాయి మత్తు పదార్థాలపై గ్రామ ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ భీమ్‌శర్మ, ఈగల్ సీఐ రాజు మత్తుపదార్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీవో ఇంచార్జ్ ఎంపీవో రామకృష్ణ, మండల వైద్యాధికారి కుషాని, ఏవో నజీరుద్దీన్, ఎంఈవో గోవర్ధన్, ఎక్స్చేంజ్ సీఐ భాస్కరరావు, గ్రామ సర్పంచ్లు ఎడవల్లి లావణ్య, నలిమేల అనిత, గుగులోతు లక్ష్మీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల అక్రమ బదిలీలు వెంటనే రద్దుచేయాలి

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

**దేవరుప్పుల, మార్చి 10 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దేవరుప్పుల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరు ఉద్యోగులపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కుట్రపడ్డారని ఆరోపించారు. 90శాతం బదిలీలు, రెండేళ్లు నిండకముందే కనీసం పంచాయతీ కార్యదర్శులను ఆప్షన్లు అడగకుండా పలుప్రాంతాలకు పంపడం ప్రభుత్వ ఆరాచకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులపై వారు ప్రతాపం చూపిస్తున్నారని ఆరోపించారు. సొంత డబ్బులుపెట్టి గ్రామాలను చక్కదిద్దిపంచాయితీ కార్యదర్శులే గుర్తుపెట్టుకోవాలన్నారు. వెంటనే అక్రమ బదిలీలను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి పాలకవర్గం లేకున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాకున్నా కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి కార్యదర్శి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి గ్రామపంచాయతీలను నడిపించారన్నారు.

జనగామ జిల్లాలో రాత్రికి రాత్రే 160మంది పంచాయతీ కార్యదర్శులను డిప్యూటేషన్‌పేరుతో బదిలీ చేయడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. జిల్లావ్యాప్తంగా జరిగిన బదిలీల్లో పాలకుర్తి నియోజకవర్గంలో 90బదిలీలు చేయడం ఝాన్సీ రెడ్డి, యశస్వినిరెడ్డి కుట్రేనని అన్నారు. ఒక్కో కార్యదర్శికి మూడునుంచి ఐదులక్షల మధ్యలో బిల్లులు రావాలని, అవి వచ్చే సమయంలో బదిలీలు చేయడం ఏంటన్నారు. బిల్లురాక కుటుంబ పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులను ఇప్పుడు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయాల్సిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

అరకొర జీతంతో సతమతం అవుతున్న కార్యదర్శిల బదిలీలు దేవరుప్పుల పంచాయతీ కార్యదర్శి, బచ్చన్నపేటకు వేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పాలకుర్తి పంచాయతీ కార్యదర్శిని



వర్ధన్నపేటకు వేయడం, కొడకండ్ల కార్యదర్శిని చిల్పూర్ వేయడం సమంజసం కాదన్నారు. ఆరు నెలలైనా వారి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులకు శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం తమ పద్ధతి మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ ద్వారా యువతకు అత్యుత్తమ శిక్షణ

**భూపాలపల్లి, మార్చి 10, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏటీసీ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందించి వారికి మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 2డి, 3 డీ మిషన్, అడ్వాన్స్డ్ సీఎన్‌సీ మిషన్, రోబోటిక్ వెల్డింగ్ మిషన్ మరియు ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రిక్ వాహనాన్ని ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించడం ద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఐటీఐ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రం ద్వారా విద్యార్థులు ఆధునిక యంత్రాలపై శిక్షణ పొందుతూ తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఇటువంటి శిక్షణ కేంద్రాలు యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జమ్మూలాల్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**గీత కార్మికులకు170 కాటమయ్య రక్షణ కిట్లు ఎమ్మెల్యే**

**భూపాలపల్లి, మార్చి10, ప్రభాతవార్త**



గీత కార్మికులకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎంత కృషి చేస్తున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలం ఎస్.ఎం.కొత్తపల్లి పరిధిలోని సోలిపేట తాళ్ల వద్ద బీసీ సంక్షేమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గౌడ్ సమాజానికి ఉపయోగపడేలా ఒక రూపాయి విలువైన పథకాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. గీత కార్మికులు ప్రతిరోజూ సుమారు 15 నుండి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ రక్షా కిట్లను అందజేస్తోందని చెప్పారు. పల్లెల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో తాటి, ఈత చెట్లను పెంచి తాటి వృత్తిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతేకాక కాటమయ్య రక్షణ కిట్లను దశలవారీగా అన్ని గ్రామాలలోని గీత కార్మికులకు ప్రభుత్వము అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాక ప్రభుత్వము కులవృత్తుల బలోపేతమే లక్ష ్యంగా ముందుకు సాగుతుందని అన్నారు అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పీటిసి కంకటి రాజవీర్ గౌడ్ బీసీ సంక్షేమం శాఖ అధికారిణి ఇందిరా , ఎక్సైజ్ సీఐ రమ్యరెడ్డి, ఎస్సై రబ్బాని భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ ,ఆర్.టి.ఐ సభ్యులు సుంకరి రామచంద్రయ్య, గౌడ సంఘం ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు ఉమ్మగాని. తిరుపతి గౌడ్ శ్రీనివాస్, గట్టు రవీందర్ గౌడ్, సర్పంచ భగవాన్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రదీప్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**భూపాలపల్లి, మార్చి 10, ప్రభాతవార్త**



భూపాల పల్లి పట్టణం లోని సింగరేణి సెక్యూరిటీ కార్యాలయం లో సోమవా రం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్త్రీల విద్యాభివృద్ధికి హక్కుల కోసం కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎస్ ఎన్ టి పి సి కార్యాలయం ప్రాంగణంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా సింగరేణి బీసీ సెల్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సిలివేరి మురళీమోహన్ శ్రద్ధాంజలి ఘటించారు ఈ యొక్క కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ నవీన్ కుమార్ ఇతర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**భూపాలపల్లి, మార్చి 10, ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం భూపాలపల్లి మంజూర్ నగర్‌లోని ఇల్లందు క్లబ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. కుటుంబాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలదేనని, నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ దేశ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు వంటగదికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షం వరకు వెళ్లగలిగే స్థాయికి ఎదిగారని, ఇది ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. ప్రత్యేకంగా సింగరేణి మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు కూడా సమానంగా కృషి చేస్తున్నారని, వారు తమ విధుల్లో కర్తవ్యనిబద్ధతతో పని చేస్తూ సంస్థకు గౌరవం తీసుకు వస్తున్నారని అభినందించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళలు నిజమైన స్ఫూర్తి ప్రతీకలని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా మహిళలు ధైర్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో మరింత ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షి ంచారు. అలాగే మహిళలు ఆరోగ్యంగా మరియు ఆర్థికంగా బలంగా ఉన్నప్పుడే కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సరైన పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు ఆర్థిక ప్రణాళికపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..... మహిళలు తమ సామర్థ్యాలను గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మహిళలు ఒకరికి ఒకరు సహకరించు కుంటూ సమాజంలో మరింత గౌరవం మరియు గుర్తింపు పొందేలా కృషి చేయాలని అన్నారు. మహిళల సాధికారతతోనే కుటుంబం, సమాజం మరియు దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా రెస్క్యూ లో వివిధ విభాగాల్లో పథకాలు సాధించిన మహిళా ఉద్యోగులకు మరియు స్పోర్ట్స్ లో కోల్ ఇండియా స్టయిలో వివిధ క్రీడలలో పథకాలు సాధించిన మహిళా ఉద్యోగులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. సేవ సమితి సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి, ఈ సంధర్భంగా వివిధ ఆటలలో గెలుపొందిన సేవా సభ్యులకు మరియు మహిళ ఉద్యోగులకు ముఖ్య అతిథులచే బహుమతులు ప్రధానం చేయడానికి జరిగింది. (ఏసియఎంఓ) డాక్టర్ పద్మజ గారు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎం. రమేష్ బ్రాంచ్ కార్యదర్శి, ఏఐటీయూసీ, పి.శ్వేత ఐఎన్‌టియూసి నాయకురాలు , సి ఓ ఎం ఓ ఐ భూపాలపల్లి అధ్యక్షులు, నజీర్, పర్సనల్ ఆఫీసర్, పి.శ్రవణ్ కుమార్, సేవా సెక్రెటరీ, రుబీన, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సమితి సభ్యులు, మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి :ఎంఈఓ రఘుపతి

**చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షి ంచాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో, చైన్ పాక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అలబడుతుందని ఎంఈఓ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు, స్వాతంత్ర్య సమరయోధుల జయంతి సందర్భంగా వారి పేర మొక్కలు నాటి సంరక్షి ంచాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్షి ్మ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమోళి, బుర్ర సదయ్య, శ్రీనివాస్, శంకర్, ఉస్మాన్ అలీ, నీలిమారెడ్డి, సరళ దేవి, కల్పన, విజయలక్షి ్మ, సుజాత, బుజ్జమ్మ, సి ఆర్ పి లు భాస్కర్, రాజు, చైన్ పాకలో సర్పంచ్ మంత మనోహర్, పంచాయతీ కార్యదర్శి పవన్, ప్రధానోపాధ్యాయుడు బొట్ల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య ను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ తౌటం లక్ష్మి**




**చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త :**

పరకాల పట్టణంలో కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరి ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తౌటం లక్షి ్మ కోరారు. ఈ మేరకు అడ్మిషన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తౌటం లక్షి ్మ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరగా నూతన భవనం ప్రారంభించడం జరుగుతుందని, అందుకు సర్పంచ్ హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించడం జరుగుతుందని అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కళాశాల నిర్వహణపై త్వరలో మండలంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు తౌటం నవీన్, అధ్యాపకులు ఆర్, ఈశ్వరయ్య, డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి సంజయ్ కుమార్, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్యాల ఎస్ఐగా సతీష్ బాధ్యతల స్వీకరణ

**చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త :**



చిట్యాల ఎస్ఐగా పి సతీష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రావణ్ కుమార్ ను బదిలీ చేస్తూ మంగళవారం జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చిట్యాల కు పి సతీష్ కుమార్ ను యమించడంతో ఎస్ఐగా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

# మానుకోట మున్సిపల్ తొలి సర్వసభ్య సమావేశం

**-పార్టీలకు అతీతంగా కలసి పనిచేద్దాం**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం తర్వాత మంగళవారం తొలిసారిగా మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్, జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్‌లు ఒక్కొక్కరుగా తమ వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సభ ప్రారంభంలో సిపిఐ కౌన్సిలర్లు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్యలైన వీదిదీపాలు, డ్రైనేజి, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అందరు కలసి పనిచేయాలన్నారు.



ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీటికై మున్నేరు వాగుపైనే ఆధారపడే పరిస్థితిని తగ్గించి ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. మిషన్‌భగీరథ పైప్‌లైన్‌లను పూర్తిచేస్తాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో త్రాగునీటి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసే అవకాశం ఉన్నందున వార్డులలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సూర్నపు సోమయ్య, తహశీల్దారు రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, మున్సిపల్ అధికారులు, అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

---

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు**

**బయ్యారం,మార్చి10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై 60రోజుల యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడారు. మార్చి 14నుండి ప్రారంభమయ్యే పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు డాక్టర్ బి.శోభన్‌బాబు, సర్పంచ్ సరోజిని, కార్యదర్శి ప్రియా, వార్డెన్ లాలయ్య, రవి, కృష్ణవేణి, కాంతారావు, వాలు, తులసీదాస్, వెంకటేశ్వర్లు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ మార్చి 6నుండి జూన్ 12వరకు 99రోజులు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణలో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన ప్రజలకు అదేవిధంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యలు గురించి తెలియజేయాలన్నారు. సులభంగా అర్థమయ్యేరీతిలో మాస్టర్ ట్రైనర్ల సహాయంతో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

మహబూబాబాద్ నుండి కలెక్టర్ స్నేహాశబరీష్ మాట్లాడుతూ 99రోజుల ప్రణాళికలో భాగంగా శాకల వారిగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు దశల వారిగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యా విముక్తి ప్రధాత సావిత్రిబాయిపూలే

**-గుగులోతు కిషన్‌నాయక్**

**మహబూబాబాద్ టౌన్,మార్చి10,ప్రభాతవార్త:**



స్త్రీ విద్యా విముక్తి ప్రధాత సావిత్రిబాయిపూలే అని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని రజాలిపేట ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రధానోపాద్యాయులు చేపూరి వెంకన్నతో కలసి సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన గొప్ప త్యాగశీలి సావిత్రిబాయిపూలే అన్నారు. స్త్రీలకు విద్యతోపాటు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం, సతీసహగమనంకు వ్యతిరేకంగా అనేక మహిళా విముక్తి పోరాటాలు చేశారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు లక్ష్మణ్‌నాయక్, దీప్తి, అంగన్వాడి టీచర్ సుభద్ర, పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి10,ప్రభాతవార్త:**



రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక రైతువేధికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 9లక్షల విలువైన సబ్సిడి వ్యవసాయ యంత్ర పరికరాలు, 19 బ్యాటరీ స్ప్రేయర్లు, 74రోట్ వేటర్‌లను రైతులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని, నానో యూరియా, డిఏపి, సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటల సాగుపై దృష్టిపెట్టి అధిక లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, ఏడిఏ శ్రీనివాసరావు, కెవికే మల్యాల శాస్త్రవేత్తలు, ఏఈవోలు,రైతులు పాల్గొన్నారు.

## గార్లలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి

**గార్ల,మార్చి10,ప్రభాతవార్త:**



సావిత్రిబాయివూలే 129వ వర్ధంతిని పురస్కరించు కొని మంగళవారం డాక్టర్ మధుపాక ఎల్లయ్య, కళాకారుడు రాజమౌళి, బైరపాక శ్రీనివాస్‌ల ఆధ్వర్య ంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హన్మంతరావు చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, జంపాల విశ్వ, మురళీ, డప్పు శ్రీను, వెంకన్న, ఫార్మసిస్ట్ జ్యోతి, గాడిపల్లి నరేష్ పాల్గొన్నారు.

## ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్‌టౌన్,మార్చి10,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని శ్రీజగన్నాథ వేంకటేశ్వర స్వామి ఏకవింశతి వార్షిక 21వ బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి, ట్రస్ట్ మెంబర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు ఆధ్వర్యంలో చివరి రోజు స్వామివారికి వసంతోత్సవం, చక్రతీర్థం వేడుకలను మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల నడుమ భక్తులు కోనేరులో హోలీ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సంతోష్, చరణ్, శ్రీముఖ, గౌతమ్, హేమంత్, గోపాలకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

**బయ్యారం,మార్చి10,ప్రభాతవార్త:**

తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యులుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పట్ల బయ్యారం కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను రాజ్యసభలో ప్రస్తావించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని అన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

*నర్సింహులపేట,మార్చి10 ప్రభాతవార్త*

మండలంలోని రూప్లతండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో



జరిగింది. ఒకరోజు ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు, పాఠశాల బాధ్యతలను స్వీకరించి తమదైన శైలిలో రాణించారు. పాలనా పగ్గాలు చేపట్టిన విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ముస్తాబై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల నిర్వహణలో కీలక బాధ్యతలను కింది విద్యార్థులు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుమాండ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఎంఈఓ గా లకావత్ గౌతమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా లాకావత్ నిత్య, అలేఖ్య, అమృత, సింధు, గాయత్రి విద్యార్థులు ఉపాధ్యాయునిగా బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు రజని తదితరులు ఉన్నారు

## ప్రభుత్వం ఇచ్చిన ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు పరచాలి

*నరసింహుల పేట మార్చి 10 ప్రభాతవార్త*

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి



వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి నేటి వరకు కూడా అమలు చేయలేదని ప్రభుత్వం ఇచ్చిన ఉద్యమకారుల హామీలను వెంటనే అమలుపరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటుచేసిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి మండల నుండి ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు వీరస్వామి లాలు రమేష్ వెంకన్న సాయి కృష్ణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి వర్ధంతి వేడుకలు

*నరసింహుల పేట మార్చి 10 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీల విద్య అభివృద్ధి హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే అని ఆ రోజుల్లో ఆడపిల్లలు చదువుకుంటేనే సమాజం సంపూర్ణంగా బాగుపడుతుందని భావించి వారి విద్య అందించడంలో ఎనలేని కృషిచేసిన ధైర్యశాలి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ సమానత్వం కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య ఉపసర్పంచ్ కాసయ్యాకయ్య సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ రామకృష్ణ సతీష్ రవి అనిల్ వీరన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థిని విద్యార్థుల విద్య సామర్థ్యాలను పరిశీలించాలి

### మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ శబరిష్

*నరసింహుల పేట మార్చి 10 ప్రభాతవార్త*

పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ఉపాధ్యాయులు పరిశీలించాలని మహబూబాద్ జిల్లా కలెక్టర్



స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనకి నిర్వహించి స్వయంగా విద్యార్థులతో సబ్జెక్టు వారీగా మాట్లాడారు అనంతరం తరగతి గదులు హాస్టలను విద్యార్థులకు అందిస్తున్న పోషకాహారం వసతులు ఉపాధ్యాయుల విద్యార్థులు హాజరు వివరాలను పరిశీలించి రానున్న కామన్ పరీక్షల నేపథ్యంలో సబ్జెక్టు వారిగా ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పలు శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక ఆర్ఐ అఖిల్

## జిపి భవనం పనులకు శంకుస్థాపన

*నెల్లికుదురు, మార్చ్ 10, ప్రభాతవార్త*

మండలంలోని తారా సింగ్ బావి తండ(హనుమాన్ తండ )గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపనకు కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులుడా. మురళి నాయక్ హాజరై హనుమాన్ తండ గ్రామపంచాయతీ పేరును తారా సింగ్ బావి తండా గ్రామపంచాయతీ పేరుగా మార్చుటకు హామీ ఇస్తూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20



లక్షలతో చేపట్టనున్న గ్రామపంచాయతీ నిర్మాణ ఎమ్మెల్యే చేతుల మీదుగా మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ తో పాటు పలువురు తండా పెద్దలు మాట్లాడుతూ...గత 40 సంవత్సరాల క్రితం తార సింగ్ నాయకులు వారసులు మంచి ఉద్దేశముతో గిరిజన విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని సుమారు మూడు ఎకరాల భూమిని బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ వారికి పాఠశాల నిర్మాణం కొరకు భూదానం చేయడం జరిగిందన్నారు. ఈ భూమి నుంచి సుమారు 5గుంటలు భూమిని గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణమునకు బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బావ సింగ్ నాయక్, బి రామస్వామి నాయక్ జనరల్ సెక్రటరీ, ట్రెజరరీ హనుమాన్ నాయక్ మరియు కమిటీ సభ్యులు మంచి సహృదయంతో భూదానం తిరిగి గ్రామ పంచాయతీ కార్యాలయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీలత యాకుబ్ నాయక్, వార్డు సభ్యులు తారసింగ్ వారసులు చంద్రు నాయక్, పర్సు నాయక్, తండా నాయకులు జగన్, బిక్షం, లక్కు, వెంకన్న, రాజన్న, యాకు పాషా తదితరులు పాల్గొన్నారు.

## టమటా రైతుల మనోవేద! ...

### మండుటెండలో కష్టపడి పండించిన కనీస ధర లేదని ఆవేదన

*నరసింహుల పేట మార్చి 11 ప్రభాతవార్త*

మండలంలోని పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీ చెందిన రైతు బొబ్బ అశోక్ రెడ్డి రెండు ఎకరాల్లో టమాటా పంటను సాగు చేశారు అయితే పంట చేతి కంది పంట దిగుబడి అధికంగా వచ్చి తీరా అమ్మడానికి మార్కెట్ కి వెళ్తే కనీసం బాక్స్ కు 50 రూపాయలు కూడా ధర పలకడం లేదని రైతు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సుమారు తమ పంట పెట్టుబడి కోసం పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని మంగళవారం తమ పంట రైతు

# తొర్రూరు వార్త

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

*నెల్లికుదురు, మార్చు 10, ప్రభాత వార్త*

మండలంలోని వావిలాల గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు. కార్యక్రమానికి పాఠశాల ఎచ్ఎం అడుప కరుణాకర్ అధ్యక్షత వహిం



చగా, ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి ఎ. రాందాసు, గ్రామ సర్పంచ్ గోగుల మమత ప్రశాంత్ యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు వివిధ పదవులను స్వీకరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా వరుణ్ తేజ్, మండల విద్యాశాఖాధికారిగా వర్షిత్, ప్రధానోపాధ్యాయుడిగా చరణ్, ఫిజికల్ డైరెక్టర్‌గా బాలాజీ, అటెండర్‌గా గణేష్, ఉపాధ్యాయులుగా నిత్యశ్రీ, లాస్య, సాయి గణేష్, రహమాన్, సరిత్ సాయి, హర్షదీప్, సాత్విక్, బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కనీజ్ కష్పుల్ వరా, రజనీ, సంతోష్, నవీన్, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి ్ర , స్థలదాత అమ్మ, అలాగే తైక్వాండో టీచర్ హన్నమ్మ పాల్గొన్నారు.

## మహనీయురాలు సావిత్రిబాయి పూలే

*ఇనుగుర్తి, మార్చి10, ప్రభాతవార్త:*

అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అక్షరమే ఆయుధంగా మహిళా లోకానికి విముక్తి ప్రసాదించిన చదువుల తల్లి, విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే కేవలం ఒక వ్యక్తి కాదు, అణచివేతపై ఎత్తిన పిడికిలి అని కొనియాడారు. "నాడు ఆమెపై సమాజం విసిరిన పేడనే నేడు మనం పూలమాలలుగా వేస్తున్నాం. మహిళలు చదువుకుని, సమాజంలో సగ భాగంగా రాణిస్తున్నారంటే అది ఆమె చలవే. "ఆమె ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాదు, ఆచరణలో పెట్టడమే మనం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, పప్పుల వెంకన్న, గోపందాస్ కృష్ణ, దేవులపల్లి వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, వల్లంల మురళి, నద్దునూరి ప్రశాంత్, చిన్నాల పరశురాములు, నకరకంటి శ్రీను, గాద్దుల రాజాలు, యండి రహీం, గుజ్జునూరి శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కోసిన పంట కూలీల పైసలు కూడా రావడంలేదని సాగుచేసిన టమాట పంటను తొలగించుకుంటూ ఎంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## శాంతి యూత్ ఆధ్వర్యంలో పూర్వ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం.....

కేసముద్రం మార్చి 10 ప్రభాత వార్త....

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శాంతియుత్ ఆధ్వర్యంలో పూర్వ సభ్యులు కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు. అనంతరం శాంతి యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అప్పయ్య అధ్యక్షుడు కంది వెంకన్న ఉపాధ్యక్షుడు మంద సాయి బాబా ప్రధాన కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి సహాయ కార్యదర్శి ఏ సల్ల వెంకన్న



కోశాధికారి ఏ సల్ల అప్పయ్య సలహాదారులు జీజుల వీరభద్రం రాజబోయిన యాదగిరి కోమటిరెడ్డి సాంబ రెడ్డి పిల్లి శ్రీనివాస్ శ్రీరామోజు శివలింగాచారి జోగు రవీందర్ మండే రాజేందర్ జిజుల రవీందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కంది వెంకన్న మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక మరియు క్రీడలలో ఎన్నో విజయాలు సాధించి ఉప్పరపల్లి గ్రామానికి కబడ్డీ క్రీడలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన ఎందరో క్రీడాకారులు కళాకారులకు ప్రత్యేక గుర్తింపు పొందారు అని అన్నారు.. అలాగే శాంతి యూత్ అసోసియేషన్ క్లబ్ అంటేనే మంచికి మారుపేరు శాంతికి నిలయమని ఈ క్లబ్ నుండి అంచలంచలుగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని అన్నారు. వృత్తిరీత్యా చాలామందికి సమయం దొరకకపోవడంతో అందరం కలుసుకోలేకపోయామని ఎన్ని పనులు ఉన్నా శాంతి యూత్ అసోసియేషన్ ను మళ్లీ మనమందరం కలిసి పూర్వ వైభవాన్ని చాటాలని అన్నారు. అనంతరం అందరూ కలిసి తమ పాత జ్ఞాపకాలను నెరవేసుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన వారిని చాలువతో ఘనంగా సన్మానించారు. గత 30 సంవత్సరాలుగా ఉప్పరపల్లి గ్రామానికి సేవలు అందిస్తున్న మండల ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పిల్లి శ్రీనివాస్ ను తమ సేవలను గుర్తించి ఘనంగా శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొత్తగూడ మార్చి 10 ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని ఎంపీ యుపిఎస్ మంగళవారం రోజు స్వయం పరిపాలన దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి అలంకరణతో ముస్తాబయి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. గట్ల సుమశ్రీ ప్రధానోపాధ్యాయురాలుగా, జిమ్మిడి గౌతమ్ ఎంఈఓ గా, ఈ విగ్నేష్, టి ప్రేమ్ పిడిలుగా బాధ్యతలను నిర్వహించారు, స్థానిక ఎంఈఓ గుమ్మడి లక్ష్మీ మ్మనారాయణ గారు పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత,!!!విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో గొప్పదని భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఉపాధ్యాయులుగా మంచి ఆఫీసర్లుగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత ఉపాధ్యాయులు తీగల రమేష్, నామాల మోహన్, మడప బేబీ, కల్తీ రాధిక, గొగ్గల భారతి, ఆలూరి శంకర్, కేశబోయిన భరత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి

గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు 'ఒక్కరు మారిన చాలు' ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాంకుడోతు గోపినాథ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్



పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం ఆయన మండలంలోని గూడూరు బాలికల ఉన్నత పాఠశాలతో పాటు అయోధ్యాపురం, తీగలవేణి, మచ్చర్ల హైస్కూల్స్, బ్రాహ్మణపల్లి కెజిబివిలను సందర్శించి ఆయా హెచ్ఎంల సమక్షంలో విద్యార్థులు ప్యాడ్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని, అనుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు. విద్య పట్ల విద్యార్థులను ప్రోత్సహించే దిశగా తమ ఫౌండేషన్ పలు కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. ఎమ్యీఓ రవికుమార్ మాట్లాడుతూ గోపినాథ్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సుజాత, సయ్యదలీ, మంగీలాల్, సునిత, ఎస్ఓ సంతోష్, నూనావత్ వీరన్న పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని డిఇఓ కార్యాలయ కోఆర్డినేటర్ ఎం సంతోష్ కోరారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు



సూచనలు చేసారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి ప్రేరణ కలిగించారు. అనంతరం మండల విద్యావనరుల కేంద్రంలో హైస్కూల్స్ హెచ్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల ఆన్‌లైన్ అటెండెన్స్‌పై సమీక్షించి సిఆర్పీలకు, ఎమ్మార్సీ సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఆయన వెంట ఎమ్యీఓ రవికుమార్ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయం

గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అన్నారు. గూడూరు సిహెచ్‌సిలో నిర్వహిస్తున్న హెచ్‌పివి వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. మహిళలను ప్రాణాంతకమైన సర్వేకల్ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో హెచ్‌పివి టీకా పంపిణిని చేపట్టారని, దేశవ్యాప్తంగా ఉన్న 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ టీకాలు వేస్తున్నారన్నారు. ప్రతి బాలిక ఈ టీకా వేసుకునే విధంగా ప్రోత్సహించి రేపటి మహిళలు క్యాన్సర్ బారిన పడకుండా చూడాలని, బాలికలు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## 12న అంగడి లీజు గ్రామసభ

గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త

గూడూరు మేజర్ గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడి (పశువుల సంత)ని మరో నూతన ఆర్థిక సంవత్సరానికి లీజుకు ఇచ్చేందుకు గాను ఈనెల 12న గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, పంచాయతి కార్యదర్శి బండి అశోక్‌లు తెలిపారు. ఈమేరకు మంగళవారం అంగడి కరపత్రాన్ని వార్డు సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. పశువుల సంత 2025-26 లీజు గడువు ఈనెల 31తో ముగిసిపోతున్నందున తిరిగి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంతను లీజుకు ఇవ్వాల్సి ఉన్నందున పెసా నిబంధనల ప్రకారం గ్రామసభ నిర్వహించి లీజు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల స్థానిక గిరిజనులు పెసా గ్రామసభలో పాల్గొని గ్రామపంచాయతి రూపొందించిన నిబంధనల ప్రకారం అంగడి లీజుకు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇనుముల యాకాంబ్రం, వాంకుడోతు శ్రీనివాస్, పత్తెం వెంకన్న, గార్లపాటి శిరీష, చిరబోయిన కుమార్, గోనె శిరీష పాల్గొన్నారు.




## జీపీ కార్మికుల సమస్యలను పరిష్కంచాలని వినతి

ఇనుగుర్తి, మార్చి 10, ప్రభాతవార్త:

గత నాలుగు నెలలుగా వేతనాలు అందక, పస్తులుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్న గ్రామ పంచాయితీ కార్మికులు మంగళవారం నాడు ఇనుగుర్తి మండల పరిషత్ కార్యాలయం ముందు తమ ఆవేదనను గళమెత్తారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో పార్థసారథికి వినతి పత్రాన్ని సమర్పించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన



పాత జీఓల ప్రకారం వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతోందని, తక్షణమే సర్పంచుల ప్రమేయం లేకుండా కార్యదర్శుల ద్వారా 'నోటిఫైడ్' చేయించి జీతాలు ఇప్పించాలని నేతలు డిమాండ్ చేశారు. కడుపు గాలిన కార్మికుడు రోడ్డుపైకి వస్తే వ్యవస్థలు స్తంభించిపోతాయని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలి. కనీస వేతనం రూ. 26,000 కు పెంచాలి. కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి. ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయించడంతో పాటు, ప్రతి కార్మికుడికి రూ.10 లక్షల ప్రభుత్వ బీమా సౌకర్యం కల్పించాలి. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు తక్షణమే రూ.20 వేలు అందించాలి. అలాగే మరణించిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, మాజీ అధ్యక్షుడు బోళ్ల రాములు, దర్శనం రాము తదితర కార్మిక నేతలు, ఎంపీడబ్ల్యూ కార్మికులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దండి : డీపీఓ హరిప్రసాద్

నెల్లికుదురు, మార్చ్ 10, ప్రభాత వార్త

మండల కేంద్రమైన నెల్లికుదురును ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పట్టుదలతో పని చేయాలని జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ను వెంటబెట్టుకొని గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్ పరిసరాలను, గ్రామంలోని పలు వార్డులలో పంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లను పరిశీలిస్తున్న క్రమంలో వ్యాపార కేంద్రాల వద్ద వ్యాపారులు రోడ్డుపై పడవేస్తున్న ప్లాస్టిక్ పేపర్లు, కాగితాలు, వ్యర్థ పదార్థాలను చూసి షాపులో నిర్వాహకులకు రోడ్డుపై పడవేయకుండా నోటీసులు ఇవ్వండని, ముఖ్యంగా బ్రాండి షాపుల వద్ద



రోడ్డుపై ఎక్కువ పడేస్తున్నారని, వారికి నోటిసులు ఇవ్వండని పక్కనే ఉన్న సర్పంచ్ కార్యదర్శులకు తెలిపారు. సర్పంచ్ పులి వెంకన్న అభ్యర్థుల మేరకు బస్టాండ్ లోని మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఉపయోగంలోనికి తేవడానికి కొన్ని మరమ్మతులు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని తెలపడంతో సంబంధిత మరుగుదొడ్లను పరిశీలించి, మరుగుదొడ్లను ఉపయోగంలోకి తక్షణ ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## లక్ష్మీ నర్సింహస్వామి కార్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, మార్చి 10, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల లక్ష్మీ మ్మ నర్సింహస్వామి కార్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి సంతోష్, ఉపాధ్యక్షుడిగా పూజారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మలిశెట్టి రవి, కోశాధికారిగా లింగాల మహేష్ లను ఎన్నుకున్నట్లు సంఘ గౌరవ అధ్యక్షుడు, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన సబ్యులు మాట్లాడుతూ.. సంఘ బలోపేతం కోసం కృషి చేస్తామని, ఫోర్ వీలర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు గంజి రమేష్ రెడ్డి, కందునూరి శ్రీను, మదన ప్రశాంత్, యూనియన్ సభ్యులు మహమ్మద్ రహీం, బోల్లోజు ప్రభాకారాచారి, మంచాల అశోక్, వల్లముల క్రిష్ణ , గుండ్రపల్లి పవన్ లు పాల్గొని నూతన కార్యవర్గానికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎస్ఐల బదిలీలు

**భూపాలపలి, మార్చి 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 9 మంది ఎస్సైలు బదిలీ అయ్యారు. మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వర్తించిన బి.అశోక్ గణపురం ఎస్సైగా బదిలీ అయ్యారు. టేకుమట్ల విధులు నిర్వర్తించిన దాసరి సుధాకర్ రేగొండ ఎస్సైగా, చిట్యాల ఎస్సైగా పని చేసిన జి.శ్రావణ్ కుమార్ భూపాలపల్లి ఎస్సై-2గా, భూపాలపల్లి విఆర్ నుండి కొత్తపల్లి గోరి ఎస్సైగా సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి, విఆర్ భూపాలపల్లి నుండి చిట్యాల ఎస్సైగా పి.సతీష్, ములుగు విఆర్ నుండి మొగుళ్లపల్లి ఎస్సైగా ఎం.సురేష్, విఆర్ భూపాలపల్లి నుండి టేకుమట్ల ఎస్సైగా జి.అమూల్య, గణపురం నుండి విఆర్ భూపాలపల్లి ఎస్సైగా ఆర్.అశోక్, కొత్తపల్లి గోరి నుండి విఆర్ భూపాలపల్లి ఎస్సైగా ఎస్.దివ్యలు నియమించినట్లు రామగుండం సీపి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్..!

**-కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

**-కాళేశ్వరంలో ప్రశ్నార్థకంగా మారిన బిఆర్ఎస్ ఉనికి**

**-మహదేవపూర్ రాజకీయాల్లో కీలక మార్పు..**

**-మంత్రి సూచనతో ఏర్పాట్లు ముమ్మరం...**

**మహదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాళేశ్వరం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి త్వరలోనే తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. కాగా హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సర్పంచ్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలాశారు. ఈసందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి మరియు కాళేశ్వరం గ్రామంలో చేపట్టాల్సిన పనులపై చర్చించినట్లు సమాచారం. మంత్రి శ్రీధర్‌బాబు సర్పంచ్‌ను సాదరంగా ఆహ్వానిస్తూ, కాంగ్రెస్ పార్టీలో చేరికకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. గత పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్ధతుతో భారీ మెజార్టీతో గెలుపొందిన మోహన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం కాళేశ్వరంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చింది. ఇప్పటికే మండలానికి చెందిన పలువురు కీలక నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతుండటంతో గులాబీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. వచ్చే కొద్ది రోజుల్లో కాళేశ్వరం నుంచి సర్పంచ్‌తో పాటు మరికొందరు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న కృషికి ఆకర్షితులై తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ అనుచర వర్గం పేర్కోంది. ఈ భారీ చేరికతో మహదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కుంట కబ్జాపై కదిలిన అధికార యంత్రాంగం

**బయ్యారం,మార్చి10,ప్రభాతవార్త:**

మండంలోని వెంకట్రాంపురం గ్రామంలో సర్వే నెంబర్ 1428లో నాయకుని కుంట గత కొంతకాలంగా కబ్జాకు గురవుతున్న విషయాన్ని గ్రామస్థులు, రైతులు ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేయగా కలెక్టర్ స్నేహశభరీష్ ఆదేశాల మేరకు అధికారులు ఇరిగేషన్ డిఈ నాగార్జునసాగర్, తహశీల్దారు నాగరాజు, విబిజి రామ్ ఏపిఎం నరేష్ నాయకుని కుంటను సందర్శించారు. నాయకుని కుంటపై విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపనున్నట్లు తహశీల్దారు నాగరాజు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా చెరువులను, కుంటలను కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట ఆర్.ఐ ఉపేందర్, సర్వేయర్ శివయ్య తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ అభివృద్ధికి దోహదపడేలా సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**



రైతుల ఆదాయాన్ని పెంచేలా, వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన శాఖలు చేపట్టాల్సిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు అత్యంత సమీపంగా పనిచేసే శాఖలు వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖలని ఆయన పేర్కొన్నారు. రైతులు పంటల దిగుబడి, పంట మార్పిడి, ఎరువులు వినియోగం, నానో యూరియా వినియోగంపై అవగాహన తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పంటలు, యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట, పాడి పరిశ్రమ తదితర అంశాలపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన అధికారి సునిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన యువ నాయకులు రజిని కుమార్

**కాటారం, మార్చి 10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం మరియు గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీరెల్లి రజిని కుమార్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ భేటీలో జిల్లాలోని వివిధ సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా బిరెల్లి రజిని కుమార్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కొరత, అభివృద్ధి పనుల్లో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన సమస్యలు, విద్యా సంస్థల్లో వసతుల కల్పన మరియు రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సంబంధిత సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. రజిని కుమార్ వివరించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిరెల్లి రజిని కుమార్ వెంట గ్రామ యువత మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రజిని కుమార్ చొరవను పలువురు అభినందించారు.

## రైతులకు చేరని సన్నధాన్యం బోనస్

**-తీవ్ర ఆందోళనలో అన్నదాతలు**

**మల్హర్‌రావు, మార్చి 10, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి కేంద్రాలలో రైతులు విక్రయించిన సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో బోనస్ వస్తుందని ఆశపడి మండలంలోని రైతులు పెద్ద ఎత్తున సన్నారకం దాన్యం సాగు చేయడం జరిగింది. కానీ మార్చి రెండో వారం వచ్చినప్పటికీ మండలంలోని 344 మంది రైతులకు 77,92,800 రూపాయల బోనస్ రైతుల అకౌంట్లో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొంతమంది రైతులకు తమ తమ అకౌంట్లో బోనస్ డబ్బులు జమ కావడం జరిగింది . బోనస్ డబ్బులు జామ కాని రైతులు రోజు బ్యాంకుల చుట్టూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం చుట్టూ ప్రదక్షణ చేస్తున్నారు. ఇట్టి విషయంపై మంగళవారం రైతులు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖలో ఆందోళనకు దిగారు. తదుపరి రైతులు జిల్లా అధికారులను సంప్రదించగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఐఎఫ్ ఎస్ సి నెంబర్ మారడం వల్లనే సాంకేతిక సమస్య ఏర్పడిందని దాటవేసే సమాధానం చెబుతూ రోజులు గడుపుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం డబ్బులు జమ చేయబడిన అకౌంట్లో బోనస్ డబ్బులకు సమస్య రావడం ఏమిటని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రైతులు కోరారు.

## అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**




కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లు పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో అంత్య పుష్కరాల ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య, ప్రణాళిక శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు ఏప్రిల్ 30 వరకు శాశ్వత పనులను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, విద్యుత్, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు, భక్తులు సురక్షి తంగా స్నానం చేసేలా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వైద్య శాఖ అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని తరచూ పరిశీలిస్తూ సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, ఆర్అండ్‌బి, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, ప్రణాళిక, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేపు కాటారం పిహెచ్‌సీలో ఉచిత మెగా వైద్య శిభిరం

**కాటారం, మార్చి 10, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఈ నెల 12న గురువారం భారీ ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. శిభిరంలో వివిధ విభాగాలకు చెందిన నిష్ణాతులైన స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కావున మండలంలోని వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, గర్భిణీలు, వృద్ధులు మరియు చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మౌనిక కోరారు. గురువారం ఉదయం నుంచే ఈ వైద్య పరీక్షలు ప్రారంభమవుతాయని, రోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా చికిత్స పొందాలని విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త**

మండలంలోని కోనాపురం గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మండల నర్సింహ స్వామి అకస్మాత్తుగా మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ మైధం రాకేష్, ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మండల కిసాన్ సెల్ ఉపాధ్యాక్షుడు పురం మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు రాజ శేఖర్, ఉప సర్పంచ్ మండల నర్సింహులు, రమేష్, రవి, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామ మూలమలుపు వద్ద అనుమాన స్పద స్థితిలో యువకుడు మృతి చెందారు. దుగ్గొండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన పోతరబోయిన మనోహరస్వామి(26) అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై సోమవారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లగా మంగళవారం శవమై కన్పించారు. తొగర్రాయి మూలమలుపు వద్ద తలకు గాయమై మరోపక్క ద్విచక్ర వాహనం పడి ఉంది. కుటుంబ సభ్యులు మరణానికి కారణం తెలియదని శవ పంచానామ జరిపి శవాన్ని అప్పగించాలని స్థానిక పోలీసులను కోరారు. దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సులు

**చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త**




యువతను పెడదోవ పట్టిస్తున్న డ్రగ్స్ మహమ్మారి నివారణపై మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మారకద్రవ్యాలనివారణ బాలికల సంరక్షణ అనే అంశంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చెన్నారావుపేట అమీనాబాద్ కస్తూర్బా గురుకులంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నెక్కొండ సిఐ రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వాటి బారిన పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. పోలీస్ చట్టాలు కఠినంగా ఉన్నందున యువత సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. దీనిపై గ్రామస్థాయి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండి అభివృద్ధికి సహకరించాలన్నారు. అలాగే సంస్కృతిక విభాగం కళాబృందం తమ పాటలు నృత్యాలతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, తాసిల్దార్ ఆబిద్ అలీ, అక్కలు చెడ గ్రామ సర్పంచ్ భూక్య సురేష్, బుజ్జి తోపాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి




**బచ్చన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త :**

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంలోనూ అన్ని రంగాల్లో రాణించడంలోనూ ముందడుగు వేయాలని పోచన్నపేట సర్పంచ్ ఎండి ఫిరోజోద్దీన్ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నూతనంగా విధులు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి భానోతు నాగరాణితో పాటుగా మహిళా వార్డు సభ్యులను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలని అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, అప్పుడే మహిళా సాధికారికకు అడుగులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమేష్ చంద్ర, వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మండేలగూడెంలో ఉచిత వైద్యశిబిరం



**రఘునాథపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :**

వాతావరణ ప్రభావం దృష్ట్యా గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మంగళవారం హైదరాబాద్ నుండి మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి మోకాళ్ల, నడుము, మెడ నొప్పులు, నరాలబలహీనత, గ్యాస్ట్రబుల్, అల్సర్, దగ్గు, దమ్ము, సర్ది, గొంతు జ్వరం, రక్తం తక్కువ ఉండడం, బలానికి మందులు, విరోచనాలు ఇలా మొదలగు వ్యాధులకు ఉచిత మందులు రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డేగల రాజశేఖర్, ఉపసర్పంచ్ బోనాసి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామం ఆదర్శ గ్రామం కావాలి



**నర్మెట, మార్చి 10 ప్రభాతవార్త :**

ప్రతిగ్రామం ఆదర్శగ్రామంగా నిల్వాలని ట్రైనర్స్ అన్నారు. వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం రెండవ రోజు సందర్భంగా ఆదర్శ గ్రామం అంటే పారిశుధ్యం మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు ఇంటింటికి తాగునీరు ప్లాస్టిక్ రహిత రామంగా అయినప్పుడు ఇట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయవచ్చు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సమావేశాలు గ్రామసభ సమావేశాలు కోరం రిజిస్టరు సమావేశాలలో ఎవరెవరు పాల్గొనాలి అనే దానిపై అవగాహన కల్పించారు. నూతన గృహ అనుమతి, లేఔట్స్ గురించి అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ నిధులు బాధ్యతలు సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యుల బాధ్యతలు విడుదల గురించి వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రేనర్స్ పూల శ్రీకాంత్, రాజేందర్, శ్రీకాంత్, సుజాత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక వైద్యశిబిరం



**బచ్చన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా ప్రణాళికలో భాగంగా బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లచే ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరానికి అధిక సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందించి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు స్పెషలిస్ట్ డాక్టర్లు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, స్పెషలిస్ట్ డాక్టర్లు ఉమా, ఆదిలక్ష్మి, అరుణ్ కుమారి, దీప్తి, రవికిరణ్, స్టెల్ల, వరుణ్, నిహారిక, అభిలాష్, మీర్జా షారున్, నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

**దేవరుప్పుల, మార్చి 10 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేజీహెచ్ఎం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గౌడ్ అన్నారు. జనగామ జిల్లా పీజీహెచ్ఎం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేవరుప్పుల మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ నల్ల లలిత మురళీధర్ గౌడ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్, జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు మర్యాల రమేష్‌బాబు, జిల్లా అధ్యక్షులు వెల్పుల చంద్రమ్, జిల్లా కార్యదర్శి జి. శంకరయ్య, ఏపీపీసి చైర్మన్ వసంత, గ్రామ సర్పంచ్ బంజారా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి



**బచ్చన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా వచ్చిన 15మంది పంచాయతీ కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో మమతాబాయి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయానికి అధిపతిగా, గ్రామస్థాయిలో పరిపాలన, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుకు బాధ్యత వహించాలన్నారు. నిత్యం గ్రామానికి జీపీకి ఉదయం 8గంటల వరకే చేరుకొని పారిశుధ్యం, తాగునీరు, జనన మరణాల నమోదు, ఇంటి, నల్ల పన్నుల వసూలు, గ్రామసభల నిర్వహణ ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పనుల పర్యవేక్షణ వంటి కీలకవిధులలో బాధ్యత నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనాథ్ రెడ్డి, నూతనంగా విధుల్లోని పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వరచారి, విఎస్ఆర్‌నగర్, అజయ్ కుమార్, ఆలింపూర్, ప్రశాంత్ బండ నాగారం ఫర్జానా బోన కొల్లూరు లక్ష్మాపూర్, కరుణాకర్ చిన్నరామన్ చర్ల, సంతోషిని నారాయణపురం, కరుణాకర్ గంగాపూర్, యాకన్న గోపాల్ నగర్, వాణిశ్రీ కట్కూర్, భాగ్యరాజ్ కొన్నే లింగంపల్లి, అశ్విని నక్కవాని గూడెం, వెంకటేశ్వర్లు పడమటి కేశవాపూర్, నాగరాణి పోచన్నపేట, స్వప్న సాల్వాపూర్, మన్సాన్‌పల్లి, సయ్యద్ పాషా రామచంద్రాపురం పాల్గొన్నారు.

# రైతుభరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

గార్ల, మార్చి10, ప్రభాతవార్త:



యాసంగి సీజన్ పూర్తి కావొస్తున్నా ఇప్పటి వరకు రైతుభరోసా అందలేదని తక్షణమే రైతుభరోసా నిధులు విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పంటసాగు కోసం రైతులు అప్పులు చేసి విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేశారని రైతు భరోసా ఇప్పటి వరకు వేయకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని లేనియెడల రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్రీను, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 129వ వర్ధంతి

గార్ల, మార్చి10, ప్రభాతవార్త:



గార్ల పట్టణంలోని మంగపతిరావు భవన్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికై సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషిచేశారని అన్నారు. 1852లో భర్త జ్యోతిరావుపూలేతో కలసి పూణేలో బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగమణి, చింతామణిక, సుజాత, కమల, అనూష, వంగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాంతమ్మ కుటుంబానికి పరామర్శ

మహముత్తారం, మార్చి 10, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన గావిడి మాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు పరామర్శించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాంతమ్మ దశదిన కర్మ సందర్భంగా మాంతమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు తరపున బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యం బస్తాను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంనేని పూజి-కృష్ణంరాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రసాద్, వార్డు సభ్యులు కొండా నితిన్, జనగాం రాజయ్య, కొంద లావణ్య-సుమన్, మాజీ వార్డు సభ్యులు దామరకుంట తిరుపతి, సీనీయర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు, గావిడి రాజయ్య, గులాం పాషా, కోరుకొప్పుల లింగయ్య తదితరులు ఉన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

**-డేంజర్ జోన్ ప్రజలకు**

**-తహసిల్దార్ రవికుమార్ సూచన**

మల్హర్‌రావు, మార్చి 10, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో గల టీఎస్ జెన్కో భూ ఉపరితల బొగ్గు గనుల ప్రభావిత ప్రాంతమైన డేంజర్ జోన్ లో కాటారం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ కే.రవికుమార్ తెలిపారు. ఇలాంటి ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వాసిత ప్రజలకు ఇండ్ల డబ్బులు ఇప్పిస్తామని ఎవరైనా దళారులు డబ్బులు అడిగే ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు ఎవరు ఎలాంటి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని తెలియజేశారు. ప్రభుత్వం నియమించిన సర్వే బృందం మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి తగిన సమాచారం ఇచ్చి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటిగా కోరారు. సర్వే బృందం సేకరించిన వివరాలను నిష్పక్షపాతంగా ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ఇట్టి విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలకు మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# చిన్నతుండ్లలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

**-గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్ గడ్డం క్రాంతి**

మల్హర్‌రావు, మార్చి 10, ప్రభాతవార్త



మండలంలోని చిన్న తుండ్ల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సాధారణ గ్రామసభ సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ..వివిధ శాఖల ద్వారా నూతన పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం అందాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దిబీ. రాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామయ్య, వార్డు సభ్యులు అవినాష్,, సరిత, లక్ష్మయ్య, సదయ్య, అఖిల, రాజేశ్వరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పులిగంటి రాజయ్య, గ్రామ పెద్దలు, మొగిలి, రాజయ్య, యూత్ లీడర్లు సాయిరాం గ్రామంలోని ప్రజలు మరియు మహిళా సంఘాలు భారీ సంఖ్యలో గ్రామసభ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# డ్రగ్స్ గంజాయి మత్తు పాన్యాల నియంత్రణ పై అవగాహన సదస్సు

కాజీపేట్ మండల్ మార్చి10(ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ గంజాయి మత్తు పాన్యాల నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం మడికొండ సిఐ.పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపు.స్వామి, బట్టుపల్లి గ్రామ అధ్యక్షులు, జక్కుల.సదానందం, గంగుల. శ్రీనివాస్ రెడ్డి,పోలెపాక. వెంకటస్వామి, కటుకూరి.రమేష్, చీమల.రాజ్ కుమార్, రాజారపు.కిరణ్ సిగ్మా కాలేజ్ లో స్టూడెంట్స్ తో. ఇతర.గ్రామాల మహిళా అధ్యక్షురాలు బట్టుపల్లి కొత్తపల్లి గ్రామాల పెద్దలు యువకులు మహిళలు పాల్గొని భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి మృతి

కాజీపేట్ మండల్ మార్చి10(ప్రభాతవార్త)



ఫాతిమా నగర్ బస్ స్టాప్ ముందు మంగళవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో జరిగినటువంటి ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి అజారా హాస్పటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటూసాయంత్రము మరణించాడు,సిటీ గార్డ్ కమాండో వెంకట్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో అకాలంగా మృతి చెందడం తీరని లోటు. మంచి క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసిన నిజాయితీ గల వ్యక్తిగా ఆయన అందరి గుండెల్లో నిలిచిపోతారు. గత ఏడాదిన్నరగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన 4 సంవత్సరాల చిన్న కుమారుడి పరిస్థితి మనసును మరింకలచివేస్తోంది.వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో దేవుడు ధైర్యం కోరుతూ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఏఆర్ కానిస్టేబుల్ మరణం పట్ల పోలీసు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 10



టీజీ ఎన్ ఏ బి డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం నీరుకుల్లా గ్రామంలోని రైతు వేదికలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ సీఐ ఆర్ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నార్కోటిక్ ఎస్సై మొగిలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు మరియు సమాజంపై వాటి ప్రతికూల ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ ,పోలీస్ సిబ్బంది, ఏ ఈ ఓ ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి: పోలీసుల అవగాహన

శాయంపేట, మార్చి 10,(ప్రభాతవార్త)

శాయంపేట మండల కేంద్రంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ టీం ఇన్స్పెక్టర్ గోపి, సీఐ పి. రంజిత్ రావు పాల్గొన్నారు.శాయంపేట, పత్తిపాక గ్రామాలతో పాటు కస్తూర్బా పాఠశాల, గట్లకానిపర్తి ప్రభుత్వ పాఠశాల, ఎం.జె.పి గురుకులంలోని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.



## హనుమకొండలో సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమం

మార్చి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హనుమకొండలోని జాక్రియా ఫంక్షన్ హాల్‌లో " సే నో టు డ్రగ్స్ " యువతను మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి దూరంగా ఉంచడం, సమాజంలో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణురెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఈగల్ టీం ఎస్పీ గిరిధర్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఎం ఈ ఓ నెహ్రూ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి, ఎక్సైజ్ ఆఫీసర్ రమ్య, ఎస్సైలు సతీష్, కిషోర్ లతోపాటు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని తెలిపారు. విద్యార్థులు మరియు యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**కుడా మాజీ మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి**

మార్చి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమ ఘనంగా నిర్వహించారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మహనీయురాలు అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మేకల బాబు రావు, కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, సల్వాజీ రవీందర్ రావు, నాయకులు మహమూద్ గౌస్ ఖాన్, కోటేశ్వర్ రావు, అఫ్జల్, సంపతి రఘు, మూటిక రాజు యాదవ్, ఆర్ కే నరేంద్ర, వినయ్, దరిగి రమేష్, గద్దెపాటి సాయి కుమార్, సారిక తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు నివాళులు

ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 10:

ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే వర్ధంతిని గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఫూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కమిటీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు సావిత్రిబాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి ఫూలే అని అన్నారు. మహిళా సంఘాల సి.ఏ సూరం రాధ, అక్కల రుద్రమ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అర్శం సుమలత, సహకార సంఘ డైరెక్టర్ అర్శం అహల్య ఆమె సేవలను కొనియాడారు. గ్రామ మహిళలు, మహిళా సంఘ సి.ఏ కిన్నెర రమాదేవి, ఎన్నపురెడ్డి సుమలత, ఫూలే దంపతుల విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాజమోళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉడుత రాజేందర్, డీలర్ అర్శం రాజమోళి తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఐనవోలు ఎస్సై పస్తం శ్రీని వాస్**

ఐనవోలు,ప్రభాతవార్త



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ అన్నా రు.మంగళవారం మండల కేంద్రంతో పాటు నందనం, పున్నేలు,కొండపర్తి గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో కలిసి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగా హన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడా రు.మత్తు జీవితాలను నాశనం చేస్తుందని,యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆ కాంక్షి ంచారు.అక్రమ విక్రయాలపై సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే మాదకద్ర వ్యా లకు దూరంగా ఉండే విధంగా స్పోర్ట్స్ పై ఆసక్తి చూపడానికి గాను విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను ఎస్ఐ అందజేశారు. కార్యక్రమంలో నార్కోటిక్ అ ధికారి,ఎస్సై వెంకటేష్, సర్పంచులు గడ్డం రఘువంశీ,జెట్బోయిన రాజు,ఉస్మాన్ అలీ,కంజర్ల సంపత్ రావు,రెవెన్యూ అధికారులు,కార్యదర్శి కిషోర్,కానిస్టేబుల్స్ తదిరులు ఉన్నారు.

## కమ్మరిపేటలో గ్రామసభ సమావేశం నిర్వహణ

ధర్మసాగర్ / వేలేరు, మార్చి 10 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ జోడు ముంతల కిరణ్ ఆధ్వర్యంలో గ్రామసభ సమావేశం నిర్వహించారు.ఈ గ్రామసభలో మహిళా సాధికారతకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో మహిళలు స్వయంగా ఎదగడం, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో మహిళల భాగస్వామ్యం పెంపొందించడం, పారిశుద్ధం, ఉన్నత విద్య, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై గ్రామసభలో చర్చించారు.అలాగే మహిళల ఆరోగ్యం, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం, క్యాన్సర్ నివారణలో మహిళల పాత్ర, ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం,స్టాండింగ్ కమిటీల నిర్మాణం, వీడబ్ల్యూఎస్సీ కమిటీ ఏర్పాటు, మహిళా చేనేత సహకార సంఘాల ఏర్పాటు వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.ఇక గ్రామంలో గృహ చట్టం అమలు, మహిళల భద్రత, వీధి దీపాల నిర్వహణ, త్రాగునీటి నిర్వహణ వంటి సమస్యలపై కూడా చర్చించారు. పంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సగభాగం వాటా సాధించాలి

**వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్**

**సావిత్రిబాయి పూలే కు వరంగల్ బార్ ఘన నివాళులు**

మార్చి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



రెండు వందల ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి విద్య నేర్పడంతో పాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి అవనిలో సగమైన మహిళా సమాజం గౌరవంగా బ్రతకడం కోసం మాతా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగపూరిత పోరాట స్ఫూర్తితో మహిళా న్యాయవాదులతో పాటు మహిళా సమాజం అన్నిటిలో సగభాగం వాటా సాధించాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్రల అధ్యక్షతన సావిత్రిబాయి పూలే హాల్ లో మంగళవారం జరిగిన సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఆధిపత్య వర్గాల అఘాయిత్యాలు కొనసాగుతున్న 200 ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి కృషి చేసిన పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళా అభివృద్ధికి ఎన్నో హక్కులను కల్పించాడని ఆ హక్కుల ద్వారా మరింత చైతన్యమై ఐక్యతతో న్యాయ వ్యవస్థలో మహిళలు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొదలుకొని ఎందరో త్యాగపలంగా మహిళలకు విద్యతో పాటు ఎన్నో హక్కులు కల్పించబడ్డాయని, అయినా కూడా ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదని, ఆయా పదవుల్లో మహిళలకు దక్కాల్సిన వాటా దక్కకపోవడం బాధాకరమని అన్నారు. బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ లలో వాటా సాధించినట్లే ప్రభుత్వం నియమించే జి.పి, ఎజిపి, పి.పి తదితర టెన్యూర్ పదవుల్లో మహిళా వాటా కోసం ఐక్యంగా పోరాడి సాధించుకున్నపుడే సావిత్రిబాయికి నిజమైన నివాళి అర్పించనట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు ఐక్యంగా పోరాడి న్యాయవాద రక్షణ చట్టం, అడ్వకేట్ అకాడమీ సాధించుకోవాలని, న్యాయవాద వృత్తిలో నమోదు చేసుకున్న మహిళ న్యాయవాదులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టైఫండ్ ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు మైదం జయపాల్, నలిగంటి శివప్రసాద్, కె నిర్మలా జ్యోతి, మహేందర్, తోట అరుణ, కొక్కొండ రమేష్, ఐ ఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్, విలాసాగరం సురేందర్ గౌడ్, జన్ను పద్మ, న్యాయవాదులు గోపిక రాణి, పద్మలత గౌడ్, జలజ, సిరిమల్ల అరుణ, లలిత కుమారి, రత్న మంజుల, శ్రీలత, గంధం శివ, ఐత ప్రసాద్, నాగేంద్రచారి, నరసింగరావు, పద్మ యాదవ్, సరిత, సుకన్య, దీప, వీణ, జయశ్రీ, శృతి, ప్రవీణ, అనిత, సౌందర్య, అంజలి, కవిత తదితరులు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆత్మకూరు మండలంలో ఘనంగా నాగూర్ల జన్మదిన వేడుకలు

ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 10

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ మా ఊరిలో వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండలంలోని గుడే పహాడ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు అందరు కలిసి నాగుర్ల వెంకన్న వేడుకలను కట్ చేసి బానసంచెలు పేలిస్తూ జంక్షన్ లో ఘనంగా వేడకలను జరిపారు ఈ



కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి ఇరుసర్ల సదానందం ఆత్మగూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మియా ప్రధాన కార్యదర్శి దువ్వదుంక రాజన్న దామెర మండల అధ్యక్షులు దామెర కుమారస్వామి ఉద్యమకారులు పోగుల రవీందర్ పోగుల సురేందర్, పులిసేరి పైడి భద్రాచలం లింగమూర్తి, వంగేటి ప్రభాకర్ ప్రభాకర్,ఎండి షమీం పాషా, వెంకన్న, బాబు పాల్గొన్నారు.